జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 4 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమరావతిలో పనుల వేగవంతానికి

# ఎస్‌పీవీ



- అమరావతి నిర్మాణంలో మరో ముందడుగు.. ఏపీ కేబినెట్ భేటీ.. కీలక అంశాలకు ఆమోదం
- అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం
- హంద్రీ-నీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం
- ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి ఆమోదం
- ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి..

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ (శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో చర్చించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్‌కు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. జలవనరుల శాఖ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. క్యారవాన్ పర్యాటకంపైనా నిర్ణయం తీసుకుంది. అమృత్ పథకం 2.%లా% పనులను ఆమోదించింది ఏపీ కేబినెట్. అలాగే, రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయంతో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చి.. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతుల భూముల్లో ప్లాట్‌లు వచ్చిన వారికి ఊరట లభించింది. - మిగతా3లో




## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది

- ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం
- హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉంది
- 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి
- ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి.



## భారత్‌తో దౌత్య బంధమే కాదు

- సాంస్కృతిక బంధం కూడా ఉంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానే
- రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉంది

## పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది



- పీవోకేలో పాక్ అరాచకం.. తొలిసారి స్పందించిన భారత్
- పీవోకేలో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి"
- "పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం"



## త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0

- భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- ప్రపంచ మ్యాప్‌లో ఉండాలనుకుంటే ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే
- లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త
- ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో న్యూఢిల్లీ చూపిన సహనం ఇకపై పునరావృతం కాదు
- ఈసారి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది
- పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించేలా చర్యలు తీసుకుంటాం"

## మరో కొత్త పథకానికి

# ప్రభుత్వ శ్రీకారం




**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు**

**2.90 లక్షల మందికి లబ్ధి**

**పథకాన్ని రేపు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**అమరావతి**

కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ - మిగతా3లో



## అమరావతిలో మలేషియా పెట్టుబడులు

**మంత్రి నారాయణతో మలేషియా ప్రతినిధులు భేటీ**

**నిర్మాణాలను పరిశీలించిన మలేషియా బృందం**

**అమరావతి**

అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది. పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి - మిగతా3లో

## 2027 పుష్కరాలకు ముందే

# పోలవరం పూర్తి చేయాలి

- పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యం
- పనుల నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని స్పష్టం
- నవంబర్‌లో ఎర్త్-కం-రాక్‌ఫిల్ డ్యామ్ పనులు ప్రారంభించాలని ఆదేశం
- పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచన
- సీసీ కెమెరాల ద్వారా పనులను పర్యవేక్షించాలని కీలక నిర్ణయం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు ముందే ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. శుక్రవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి - మిగతా3లో



## మహిళల భద్రత కోసం

# 'శక్తి టీమ్' సేవలు భేష్

**సిబ్బందిని అభినందించిన హోం మంత్రి అనిత**

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తతో కలిసి పోలీసుల పనితీరుపై సమీక్ష**

**అమరావతి**

రాష్ట్రంలో మహిళల భద్రత కోసం కఠినంగా వ్యవహరించాలని శక్తి టీం మరింత బలోపేతం చేయాలని సీనియర్ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని హోం మంత్రి అనిత పోలీస్ అధికారులకు సూచించారు డీజీపీ కార్యాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. - మిగతా3లో

# అమరావతిలో పనుల వేగవంతానికి ఎస్‌పీవీ

-మొదటిపేజీ తరువాయి

అటు ప్రభుత్వ భవన సముదాయాల పక్కన ఉండి.. ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూములను కూడా సేకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది మంత్రి మండలి. ఈ నిర్ణయంతో అమరావతి భూముల విషయంలో పూర్తిస్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయి.

**ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి..**

ఏపీలోని అన్ని చెరువుల్లో పూర్తిస్థాయి నీటి నిల్వలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులను అభినందించారు సీఎం చంద్రబాబు. పూర్ణోదయ పథకంలో ఆంధ్రప్రదేశ్‌ను చేర్చాలని సూచించారు. విజయవాడ ఉత్సవాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను సీఎం అభినందించారు. ఇలాంటి ఉత్సవాలు ప్రతి జిల్లాలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృత్తం కాకుండా ఆయా జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని హుకుం జారీ చేశారు. ఈనెల 16వ తేదీన జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.

**పలు రిజర్వాయర్లకు మరమ్మతులు: మంత్రి కొలుసు పార్థసారథి**

హంద్రీ-నీవా ప్రాజెక్టులో అమిడ్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు మంత్రి కొలుసు పార్థసారథి.

**క్యారవాన్ టూరిజం..**

అనంతపురం- ఉరవకొండ %-% వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు.

**ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం..**

'సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్‌వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

**ట్రాన్స్ కో డిపార్టుమెంట్‌లో సవరణలు..**

'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించాం. జేఎస్‌డబ్ల్యూ న్యూ ఎనర్జీ జలదుర్గం వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ని అక్కడ నిర్మించే స్టీల్ ప్లాంట్‌కి వాడుకోవడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించాం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించాం. దీనికి ఒక సలహామండలి నిర్మాణానికి ఆమోదించాం. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ అసైన్‌ల్యాండ్‌ని కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# స్వచ్ఛాంధ్ర.. రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు

**జిల్లా స్థాయిలో 1,257 మంది విజేతలు**

**ఈ నెల 6 న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధానం**

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి**

**అమరావతి :** స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులను ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేయనున్నట్లు శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా స్వచ్ఛ జిల్లాగా అవార్డు కు ఎంపికయ్యిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 మంది, జిల్లా స్థాయిలో 1,257 మంది, మొత్తంగా 1,326 మంది విజేతలకు బహుమతులు అందజేయనున్నారన్నారు. ఒకటి నుంచి మూడు లక్షల జనాభా ఉన్న పట్టణాల విభాగంలో గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలు అగ్రస్థానాల్లో నిలిచాయని అన్నారు. 50,000 లోపు జనాభా ఉన్న పట్టణాల విభాగంలో చిత్తూరు జిల్లా పలమనేరు మునిసిపాలిటీ, కుప్పం మున్సిపాలిటీ, నెల్లూరు జిల్లా ఆత్మకూరు మునిసిపాలిటీ గుర్తింపు పొందాయని తెలిపారు. దేశంలోనే రాష్ట్ర స్థాయిలో జరిగిన అతి పెద్ద శుభ్రత సర్వే అని ఆయన తెలిపారు. అవార్డుల ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో పారదర్శకంగా జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో 1,12,833 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించామని, సాసా (స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర) పోర్టల్, మొబైల్ యాప్ లతో అనుసంధానించి ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియ నిర్వహించామని తెలిపారు. పట్టణాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి, వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరచిన వారికి అవార్డులు అందజేయనున్నారని తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ %-% రీయూజ్ %-% రీసైకిల్' చేయడం వంటి విషయాల్లో సరికొత్త ఆలోచనలు చేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశామన్నారు. కొన్ని గ్రామ పంచాయతీలు శుభ్రత విషయంలో అత్యుత్తమ పనితీరును ప్రదర్శించాయని, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలంలోని చౌదువాడ, ప్రకాశం జిల్లా చిమకూర్తి మండలంలోని ఆర్.ఎల్. పురం, కొనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని లొల్ల, కష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని చల్లపల్లి, వైయస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలంలోని చెన్నూరు, చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలోని కానమకులపల్లె గ్రామాలు విజేతలుగా నిలిచాయన్నారు. విజేతల పూర్తి వివరాలు సాసా పోర్టల్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల 6వ తేదీ న నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాయంత్రం 4 గంటలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# జనసేన పార్టీలో కీలక మార్పులు- నాగబాబు పదవి రామ్ తాళ్లూరికి

**విజయవాడ :** జనసేన పార్టీ వ్యవహారాలను చూసే బాధ్యతలను రామ్ తాళ్లూరి కి అప్పగిస్తూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. రామ్ తాళ్లూరి ఇక నుంచి పార్టీ సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్వహిస్తారని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా రామ్ తాళ్లూరిని నియమించినట్లు అయింది. ఆయన పార్టీ అంతర్గత అంశాలను చూసుకుంటారని ప్రకటించారు. ఇప్పటి వరకూ ప్రధాన కార్యదర్శిగా నాగబాబు చూస్తున్న వ్యవహారాలు మొత్తం ఇక నుంచి రామ్ తాళ్లూరి చూస్తారు. ఇప్పటికే జనసేన పార్టీ ఐటీ విభాగాన్ని రామ్ తాళ్లూరినే చూసుకుంటున్నారు. నాగబాబు బాధ్యతలు కూడా ఆయనకే ఇస్తూ పవన్ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి ఆయన కలిసి పని చేస్తున్నారు. తన నియామకంపై రామ్ తాళ్లూరి సంతోషం వ్యక్తం చేశారు. పవన్ ను మొదటిసారి కలిసిన రోజు నుంచి అదే ఉత్సాహం, ప్రజల కోసం అంకితభావం కొనసాగుతోందన్నారు. పార్టీ వ్యవహారాల కోసం నాగబాబు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం .. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా జనసేన వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణించాలని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారు. ఈ నియామకం అందుకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు. రామ్ తాళ్లూరి ఖమ్మంజిల్లాకు చెందిన ఎన్నారై. సినిమాలు కూడా నిర్మించారు. పవన్ కల్యాణ్‌కు అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందారు. రామ్ తాళ్లూరి అమెరికాలో లీడ్ ఐటీ కార్ప్ , ఫ్లై జోన్ ట్రాంపోలిన్ పార్క్, రామ్ ఇన్నోవేషన్స్ (రియల్ ఎస్టేట్) వంటి వ్యాపారాలను నడుపుతున్నారు. సినిమా రంగంలో రాఖీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమాలు నిర్మించారు.




**పిఠాపురం జనసేనలో మర్రెడ్డి శ్రీనివాసరావు మార్పు తప్పదా?**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్ ఎవ్వరు అనేదానిపై పెద్ద డౌట్ వ్యక్తం అవుతోంది.. ఎందుకంటే పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తోన్న మర్రెడ్డి శ్రీనివాసరావును ఆ బాధ్యతల నుంచి తప్పిస్తున్నారన్న ప్రచారం స్థానికంగా జోరుగా సాగడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. స్థానికంగా ఆయనపై పార్టీలో ఉన్న అసంతృప్తే ఆయన పెద్దగా చురుగ్గా ఉండడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది.. అయితే ఆయనకు పార్టీ అధినేత నుంచి పుష్కలంగా ఆశీస్సులు ఉండడం, ఆయనపై అధిష్టానానికి సానుకూలత ఉండడంతో ఆయన ముందుండి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. అయితే గత కొంత కాలంగా ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌పై వస్తున్న పుకార్ల ఈనేపథ్యంలోనే ఇటీవల నియోజకవర్గంలో పర్యటించిన జనసేన ముఖ్యనేత, ఎమ్మెల్సీ హరిప్రసాద్ విలేకరులు అడిగిన ప్రశ్నకు షాకింగ్ సమాధానం ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీలో ముందునుంచి అన్నీతామే వ్యవహరించిన వారిని పక్కన పెట్టారని, కొత్తగా వైసీపీలో నుంచి, ఇతర పార్టీల్లో నుంచి వచ్చిన వారిని పార్టీలో ప్రాముఖ్యత ఇస్తున్నారని ముందునుంచి కొంత మందిలో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ఇది నియోజకవర్గంలో పలు సందర్భాల్లో బట్టబయల?ంది.. ఇది చేబ్రోలు సీతారామాలయంలోని జే గంట విషయంలో బయటపడింది. అయితే ఇటువంటి సందర్భాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, లేక ఎమ్మెల్సీ హరిప్రసాద్ ఇలా ఎవరో ఒక నేతలు వచ్చి సర్ధి చెప్పడం పరిపాటిగా మారింది..ఇక్కడ విషయాలన్నీ జనసేనాని దృష్టికి వెళ్లడం లేదని, తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదని చాలా మంది జనసేన పార్టీ నేతలే లోలోన మధనపడిన పరిస్థితులున్నాయని విశ్వసనీయంగా తెలుస్తోంది..దీనికి తోడు నియోజకవర్గ ఇంచార్జ్ స్థానికంగా లేకపోవడం, ఆయన ఏదైనా సమావేశాలుంటేనే హాజరయ్యే పరిస్థితి ఉండడం తమ ఇబ్బందులను ఎవ్వరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని జనసేన నేతలు వాపోయిన పరిస్థితి కూడా కనిపించింది.. ఈనేపథ్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మార్పు జరిగనుందా..? అందుకే నియోజకవర్గంలో ఈరకమైన వార్తలు హల్‌చల్ చేస్తున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి..

## 2027 పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

అవసరమైన అన్ని అనుమతులను కేంద్ర జల సంఘం కేంద్ర జలవనరుల శాఖ నుంచి త్వరితగతిన సాధించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశం సందర్భంగా, ప్రాజెక్టు పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. డయాఫ్రమ్ వాల్ పనులు గణనీయంగా పూర్తయ్యాయని, బట్రెస్ డ్యామ్ పనులు 100 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, ప్రధాన డ్యామ్‌కు సంబంధించిన ఎర్త్-కం-రాక్‌ఫిల్ పనులను ఈ ఏడాది నవంబర్‌లో ప్రారంభించి, 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అదేవిధంగా, పోలవరం కుడి కాలువ టన్నెల్, అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 2026 జనవరి నాటికి పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసి, అనకాపల్లి వరకు నీరందించాలని లక్ష్యంగా నిర్దేశించారు. భూసేకరణ, పునరావాస కార్యక్రమాలను కూడా ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టును కేవలం సాగునీటి ప్రాజెక్టుగానే కాకుండా, ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టును జాతీయ రహదారితో కలుపుతూ ఒక ఐకానిక్ రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించారు. రాజమహేంద్రవరాన్ని కేంద్రంగా చేసుకుని 'అఖండ గోదావరి' ప్రాజెక్టును కూడా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రాజెక్టు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)కి అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం 'శక్తి టీమ్' సేవలు భేష్

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో జరిగిన పోలీస్ నియామకాలు, అప్పా గ్రేహౌండ్స్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం, హోం మంత్రి టెక్ టవర్‌ను సందర్శించారు. అక్కడ శక్తి టీమ్ కాల్ సెంటర్‌ను పరిశీలించి, వారి సేవలపై సంతప్తి వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్ చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేందుకు మహిళల్లో ప్రభుత్వంపై నమ్మకం కలిగే విధంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని అన్నారు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు కమిషనర్లు ఎప్పటికప్పుడు మహిళా కేసులపై సమీక్ష నిర్వహించాలని మహిళల జోలికొస్తే ఎవరిని వదలకండి అని పోలీస్ అధికారులకు సూచించారుఈ సమావేశంలో సీనియర్ పోలీస్ అధికారులు మధుసూదన్ రెడ్డి రవిశంకర్ అయ్యర్ రవి ప్రకాష్ సత్య యేసు బాబు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

## మరో కొత్త పథకానికి ప్రభుత్వ శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు. సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది. వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదని ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## అమరావతిలో మలేషియా పెట్టుబడులు



-మొదటిపేజీ తరువాయి

నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు...ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు...ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్ కో మంత్రి పప్పారాయుడు,క్లాంగ్ ఎంపీ గనబతిరావ్,మలేషియా %-% ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు,పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..అమరావతి అభివద్ధికి భారత్ తో కలిసి పనిచేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు. ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్ట్ ల గురించి మంత్రి నారాయణకు వివరించారు...ప్రధానంగా ఐదు కీలక సెక్టార్ లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి..ఎడ్యుకేషన్,టూరిజం %-% హాస్పిటాలిటీ,ట్రేడ్ అండ్ కామర్స్,రియల్ ఎస్టేట్(టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, అభివృద్ధి, మౌళిక వసతులు కల్పన), తెలుగు సంస్కతి, సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్ ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు.అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది...అలాగే ఫైవ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు బెర్జయ గ్రూప్ ముందుకొచ్చింది. అమరావతిలో జరుగుతున్న అభివద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి, పనులు కూడా ప్రారంభమయ్యాయని, నిర్ధేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కేపిటల్ సిటీలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరోగా, 1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు చెందిన 4000 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు మంత్రి.అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు,అసెంబ్లీతో పాటు హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంతమేర ఆటంకం కలిగిందని....రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మంత్రి నారాయణ మలేషియా బందానికి వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై ఉక్కుపాదం: 110 వాహనాలు స్వాధీనం, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్!





**రాయచోటి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రోడ్డు భద్రతను, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో అన్నమయ్య జిల్లా పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి కఠిన ఆదేశాల మేరకు, మదనపల్లి సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్‌పై గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో, మదనపల్లి డీఎస్పీ శ్రీ ఎస్.మహేంద్ర గారి పర్యవేక్షణలో మొత్తం 110 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.18 సంవత్సరాల లోపు మైనర్లు ద్విచక్ర సంఘటనలు ఇటీవల పెరిగాయి. వాహనాలలో సైలెన్సర్ ఆల్టరేషన్లు, బాడీ మాడిఫికేషన్లు వంటి అక్రమ మార్పులు చేసి, రోడ్లపై ప్రమాదకరంగా ప్రవర్తించడం రోడ్డు ప్రమాదాలకు దారితీస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి, అమూల్యమైన ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ కఠిన చర్యలు తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన మైనర్లను, వారి తల్లిదండ్రులను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి, డిఎస్పీ శ్రీ ఎస్.మహేంద్ర గారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం నేరం. మైనర్ వాహనం నడిపితే, ఆ వాహన యజమానులైన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి, భారీ జరిమానాలు విధిస్తారు. అక్రమ ఆల్టరేషన్లు చేసిన వారిపై కూడా కేసులు నమోదవుతాయి. బీమా చెల్లదు, ప్రమాదం జరిగితే పరిహారం పొందే అవకాశం ఉండదు. అనుభవం లేని రాష్ డ్రైవింగ్ వల్ల వాహనం నియంత్రణ తప్పి ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతాయి. మైనర్ల నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా, పాదచారులు, ఇతరులు కూడా బలవుతారు. చిన్న వయసులో జరిగే ప్రమాదాలు శాశ్వత దివ్యాంగత్వానికి లేదా ప్రాణ నష్టానికి దారితీస్తాయి.మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా పరిగణించబడుతుంది. పిల్లలు చట్టబద్ధమైన వయసు వచ్చేవరకు వాహనాలు ఇవ్వకుండా కఠిన పర్యవేక్షణ వహించాలి.అన్నమయ్య జిల్లా ఎస్పీ కఠిన హెచ్చరిక!ఈ సందర్భంగా మదనపల్లి పోలీసుల చర్యలను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు అభినందించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. “మైనర్లు డ్రైవ్ చేస్తూ పట్టుబడితే, బండిని సీజ్ చేయడంతో పాటు, వారి పైన, వాహన యజమానులైన వారి తల్లిదండ్రుల పైన చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది” అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ లేదా వాహనాల్లో అక్రమ మార్పులు గుర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి వన్ టౌన్ సిఐ, రఫీ, ఎస్ఐలు అన్సర్ భాష, రహీముల్లా, ముదివేడు ఎస్ఐ, దిలీప్ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్‌తో దౌత్య బంధమే కాదు



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. భారతీయ సినిమాలకు రష్యాలో చాలా పాపులారిటీ ఉందని చెప్పారు. సోచిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పుతిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ప్రేమ అని, అందుకే ఇండియన్ సినిమాలను రాత్రింబవళ్లు ప్రసారం చేసేందుకు ప్రత్యేకంగా ఓ టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నామని పుతిన్ తెలిపారు. భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానేనని అన్నారు. రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉందని పేర్కొన్నారు. చాలామంది భారతీయ విద్యార్థులు రష్యాలో చదువుతున్న విషయాన్ని పుతిన్ గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, ముఖ్యంగా సినిమాలపై రష్యన్‌లు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారని అన్నారు. కాగా సోవియట్ కాలం నుంచే రష్యాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి లాంటి బాలీవుడ్ స్టార్ల పేర్లు ఇప్పటికీ ప్రతి రష్యన్ ఇంట్లో వినిపిస్తాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో పాశ్చాత్య సినిమాలు రాకుండా మాస్కో నిషేధం విధించింది. దాంతో బాలీవుడ్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన ‘డిస్కో డ్యాన్సర్’ మూవీ సోవియట్ యూనియన్‌లో ప్రభంజనం సృష్టించింది. ఆ సినిమా చూసేందుకు జనాలు బారులు తీరారు. అది అత్యధిక వసూళ్లు రాబట్టిన ఇండియన్ సినిమాగా నిలిచింది. ఆ సినిమాలోని ‘జిమ్మీ జిమ్మీ ఆజా ఆజా’ అనే పాట రష్యాలో మార్మోగిపోయింది. కాగా, భారతీయ సినిమాలపై పుతిన్ తన ప్రేమను వ్యక్తపర్చడం ఇదే తొలిసారి కాదు. గతేడాది బ్రిక్స్ సదస్సు సమయంలోనూ ఇండియన్ మూవీస్‌పై ఆయన స్పందించారు. ఇండియన్ మూవీస్‌ను ప్రచారం చేసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..**
**వాటి ప్రసారం కోసం రష్యాలో ప్రత్యేక టెలివిజన్ ఛానెల్ ఉంది : పుతిన్**

భారత్-రష్యా మధ్య మంచి సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. రాజకీయంగా, దౌత్యపరంగా రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మాస్కోతో న్యూఢిల్లీ బంధం మరింత బలపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై రష్యా అధినేత పుతిన్ (%ఎశ్రీఖఎఅఎఅతీ ూాబ్‌అఅ%) తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్ (%×అఎఖుఅ జఅఅవఝ%)కు రష్యాలో భారీ ప్రజాదరణ ఉందని అన్నారు. నల్లసముద్రంలోని రిసార్ట్ నగరం సోచిలో జరిగిన చర్చా కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాలపై తన ప్రేమను చాటుకున్నారు. ‘భారత దేశమే కాదు.. భారతీయ సినిమాలంటే మాకు చాలా ఇష్టం. అందుకే భారతీయ సినిమాలను రాత్రి, పగలు ప్రసారం చేసేందుకు ఓ ప్రత్యేక టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నాం. బహుశా భారత సినిమాల ప్రసారానికి ప్రత్యేక టెలివిజన్ ఛానల్ ఉన్న ఏకైక దేశం రష్యానే కావొచ్చు’ అని పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా-భారత్ మధ్య రాజకీయంగా, దౌత్యపరంగానే కాకుండా సాంస్కృతిక, మానవతా సంబంధాలు కూడా బలంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. తమ దేశంలో చాలా మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సినిమాల పట్ల రష్యన్లకు చాలా ఆసక్తి ఉందని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కాగా, సోవియట్ కాలం నుంచే భారతీయ సినిమాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. రాజ్ కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ తారల పేర్లు రష్యాలోని ప్రతీ ఇంట్లో వినిపిస్తాయి. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన బ్లాక్‌బస్టర్ ‘డిస్కో డాన్సర్’ సోవియట్ హయాంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రంగా నిలిచింది.

# పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది



**ఇంటర్నెట్‌డెస్క్:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అల్లర్లు హింసాత్మకంగా మారి 12 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత ప్రభుత్వం తొలిసారి స్పందించింది. పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసిందని విదేశాంగశాఖ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. “పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతోన్న నిరసనలు, అమాయక ప్రజలపై పాక్ బలగాల అరాచకత్వంపై పలు కథనాలు మా దృష్టికి వచ్చాయి. పీవోకే లో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి” అని అంతర్జాతీయ సమాజాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ కోరారు. “పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం” అని దాయాదిని భారత్ నిందించింది. ఈ అల్లర్లకు భారత్ కారణమని పాక్ పరోక్షంగా వ్యాఖ్యలు చేసింది. మన శత్రుదేశానికి ఉపయోగపడేలా నిరసనలకు దిగొద్దని పాక్ మంత్రి అహ్సాన్ ఇక్బాల్ అన్నారు. ఆ దేశ ప్రభుత్వ అశక్తతను భారతపై రుద్దాలని చూశారు. ఇదిలాఉంటే.. పీవోకే తమ దేశంలో అంతర్భాగమని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది “కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడతాం. మరో మాట మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు” అని ఆపరేషన్ సిందూర్ సమయంలో తేల్చిచెప్పింది. కాగా.. సెప్టెంబర్ 26 నుంచి అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ “షటర్-డౌన్.. వీల్-జామ్” పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భారీగా బలగాలను మోహరించింది. ఈ క్రమంలో కాల్పులకు తెగబడటంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది వరకు గాయపడ్డారు.

## శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనను అలవర్చుకుని మంచి పౌరులుగా మారాలి

– జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** శుక్రవారం స్థానిక కేంద్ర కారాగారంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్ జడ్జ్ యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ, ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో వసతులను కల్పించిందన్నారు. క్షణికావేశంలో నేరం చేసి ఇక్కడకు ఖైదీలుగా వచ్చిన మీరు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలన్నారు. గతమంతా మర్చిపోయి ఇక్కడ నుండి విడుదలయ్యాక ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని అందుకుని హుందాగా జీవిస్తూ సమాజంలో గౌరవ ప్రతిష్టలను పొందాలన్నారు. కారాగారంలో ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించాలని ఖైదీలను ఉద్దేశించి అన్నారు. ఎం.ఏ సోషియాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన ఖైదీని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



**బాపట్ల అక్టోబర్ 3 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్‌ను జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనగంటి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు బొకేను అందజేసి జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చించారు.

## జెటీపిటి దుర్గ మహాలక్ష్మి ని సత్కరించిన అంకెం సురేష్ దంపతులు



**జి.కొండూరు:( అక్టోబర్ 03,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, సతీమణి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని శుక్రవారం..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత ఆశీస్సులతో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా జెటిపిటి దుర్గ మహాలక్ష్మి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామం లో వారి నివాసం నందు మహాలక్ష్మి కి శాలువాతో సత్కరించి, అభినందించారు.

## దళితవాడకు దారి ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఎందుకు?

సిపిఐ



**గాలివీడు అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం అరవీడు గ్రామ పరిధిలోని అలకాన్ చెరువు హరిజనవాడకు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం దళితవాడ ప్రజలతో కలిసి మట్టి రోడ్డుపై కూర్చొని ఆయన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ దళితుల బ్రతుకులు మాత్రం మారడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా అలకాన్ చెరువు హరిజనవాడకు రహదారి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో నాయకులు రహదారి నిర్మిస్తామని హామీలు ఇస్తూ ఓట్లు వేయించుకుని, తరువాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు.అత్యవసర వైద్య సేవలు అందక,సరైన రవాణా మార్గం లేక అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నప్పటికీ,పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు.నేటికీ పేదరికం, అంటరానితనం,అవమానాలతో పాటు కనీస సౌకర్యాలు కూడా అందక దళితవాడలు మరుగున పడ్డాయన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత రహదారి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షజిల్ అహ్మద్,బాబా ఫక్రుద్దీన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి గ్రామ పంచాయతీలో ఘనంగా 156 వ మహాత్మా గాంధీ జయంతి






**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 03** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి దాదిపోగుసుంకన్న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా వెల్దుర్తి సర్పంచ్ ముత్యాల శైలజ, వెల్దుర్తి జడ్పీటీసీ దాదిపోగు సుంకన్న.మాట్లాడుతూ , మహాత్మాగాంధీ పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని, భారత దేశమునకు స్వాతంత్రం సాధించడంలో ముఖ్య పాత్ర పోసించిన ఒక భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త, మరియు సామాజిక కార్యకర్త, అతను అహింస మరియు సత్యగ్రహం సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనపై పోరాడారు అని. ఆయన భారతదేశానికి " జాతిపిత" బాపుగా గౌరవింబడినారు అని మరియు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి గురించి తన ప్రసంగంలో వివరించారు.మహాత్మ గాంధీ అవలంబించిన సిద్ధాంతాలలో నిజం మాట్లాడడం మన ఇంటినుండి మనతోనే మొదలవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి నాయకులు ముత్యాల దేవరాజ్, పెద్దన్న, వార్డ్ మెంబర్లు, మధు, బెస్త శంకర్, నాయకులు అనకల బాలాజీ, గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిట్టచివరి మనిషి కలలే గాంధీ స్ఫూర్తి

కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిట్టచివరి లబ్ధిదారుడిని ఎప్పటికప్పుడు గుర్తు చేసుకోవాలన్న గాంధీజీ సూక్తి ప్రతి అధికారికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పమాలలతో నివాళు లర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేటట్లు యంత్రాంగం కృషి చేయాలని అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అధికారులు కార్యోన్ముఖంగా ఉండాలని సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డు సాధించిందని తెలిపారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి అలవాటుగా మారాలని పిలుపునిచ్చారు.గాంధీజీ సిద్ధాంతాలు ప్రపంచానికే మార్గదర్శకమని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. ఉప కలెక్టర్లు లవన్న, నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకున్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి చేసిన నిస్వార్థ సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏవో మల్లికార్జునరావ్ ఆర్డిఓ గ్లోరియా బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ప్రమాదంలో నష్టపోయిన ఆటో కార్మికునికి న్యాయం చేయాలి

సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర




**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలో సెప్టెంబర్ 30వ తారీకు మధ్యాహ్నం మధ్యాహ్నం 2:30 నిమిషాలకు హెవీ లోడు గల లారీ బ్రేకులు ఫెయిల్ అయి ఆటో స్టాండ్ లో ఆగి ఉన్న ఆటోను గుద్దడంతో -2320. గల ఆటో పూర్తిగా పాడవడంతోపాటు ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు ఒక చిన్న పాప మరణించడం జరిగింది పోలీసులు కేసు నమోదు చేసుకుని నేటికీ నాలుగు రోజులు అవుతున్న సంబంధిత లారీ ఓనర్ను అరెస్టు చేయలేదని వెంటనే లారీ ఓనర్ను అరెస్టు చేసి ఆటోలో మరణించిన వారితో పాటు పాడైపోయిన ఆటో కార్మికున్ని కూడా ఆదుకోవాలని శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర మాట్లాడుతూ అప్పులు తెచ్చుకొని ఆటోలు నడుపుకుంటున్న ఆటో కార్మికులు ఆటో స్టాండ్ లో పెట్టుకున్న రోడ్డులో తిరుగుతున్న పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులకు గురై ప్యాసింజర్ వారికి అమ్మాయిలకు చేరుస్తున్న ఆటో కార్మికులకు ఇలాంటి ప్రమాదాలు జరిగితే వారి జీవనోపాధి రోడ్డున పడుతుందని దీని వెంటనే గమనించి ఆటో కార్మికునికి న్యాయం చేయాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకలు చేపడతామని వెంటనే ప్రమాదంలో పాడైపోయిన ఆటో కార్మికునికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి కి లారీ ఓనర్ను అరెస్టు చేసి ప్రమాదంలో నష్టపోయిన ఆటో కార్మికునికి న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ మండలం సిఐటి నాయకులు బురుజుల రాముడు డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దూదెకొండ కోడం దుగ్గెన్న. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జయప్రకాష్, అక్బర్, సురేష్, కాసిం వలి, మహమ్మద్, రవి, రంగా, శ్రీను, కిరణ్, ఆది, వెంకప్ప, తదితరులు పాల్గొన్నారు,

# అన్నమయ్య జిల్లా ఎస్పీ,కలెక్టర్‌తో మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

**రాయచోటి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష శుక్రవారం రాయచోటిలో జిల్లా ఎస్పీ ధీరజ్, కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ముందుగా కలిసే అవకాశం లేకపోవడంతో సమావేశాల అనంతరం భేటీ అయ్యారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమన్వయం, ప్రజల చైతన్యం పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ భేటీ ద్వారా ప్రభుత్వ, స్థానిక అధికారుల సమన్వయం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ముగతి గ్రామంలో ఘనంగా దస్తగిరయ్య ఉరుసు మహోత్సవం



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** మండల పరిధిలోని ముగతి గ్రామంలో దస్తగిరయ్య స్వాముల వారి ఉరుసు మహోత్సవము శుక్రవారం గంధము, శనివారము ఉరుసు మహోత్సవం ఘనంగా జరుగుతున్నాయని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నాయకుడు కాశీ విశ్వనాథ్ మరణం తీరని లోటు


**సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర**

**మా మిత్రుడు కాశీ విశ్వనాథ్ మాకు అందనంత దూరాలకు వెళ్లారు. ఆయన మరణం మమ్మల్ని కలిచి వేస్తుంది. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి. ఖాసిం, మండల కార్యదర్శి రమేష్,**





**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ అక్టోబర్ మూడు పత్తికొండ సిపిఎం పార్టీ కార్యాలయం నందు ప్రజానాట్యమండలి కాశీ విశ్వనాథ్ సంతాప సభ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి. కాసిం, మండల కార్యదర్శి రమేష్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర మాట్లాడుతూ మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు సిఐటియు మండల అధ్యక్షులు గా సిపిఎం పార్టీకి ఎన్నో సేవలు అందించిన కాశి విశ్వనాథ్ మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను రాబోవు యువ కళాకారులు ప్రజానాట్యమండలి గాయకులు నెరవేర్చాలని అన్నారు. అనంతరం పి ఖాసిం రమేష్ మాట్లాడుతూ మా మిత్రుని మరణం కలచివేసిందని ఆయన మా మధ్య లేడు అన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్ డివైఎఫ్ఐ అధ్యక్షులు దూదేకుల కోడం దుగ్గెన, సిఐటియు మద్దికేర మండలం నాయకులు బురుజుల రాముడు, ఆటో కార్మిక సంఘం నాయకులు జై, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో మురుగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు



**రాయచోటి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో భాను హరి రెసిడెన్సీ దగ్గర మురుగునీరు రోడ్డుపై ఏరులై పారిపోతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పలువురి వాహనదారులు జారి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.చాలా రోజులుగా మురుగునీరు నిల్వ ఉండటంతో పాచిపడి, దుర్వాసనతో పాటు దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సమస్యపై మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతిపితకు జిల్లా ఎస్పీ నివాళి



**బాపట్ల అక్టోబర్ 2ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఏఆర్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అహింసను ఆయుధంగా మలచుకొని దేశానికి స్వాతంత్ర్యం అందించారని, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ సారథి, సిసిఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్లలో క్యారవాన్ టూరిజం సూర్యులంక బీచ్‌కు కొత్త ఆకర్షణ



**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాకు వచ్చే పర్యాటకులు అద్భుతమైన అనుభూతి పొందేలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏఎస్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యారవాన్ టూరిజం బస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన,పర్యాటక అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం రాబోయే రోజుల్లో నూతన వరవడిని చూపుతుంది. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ బస్సులోని సౌకర్యాలను నేను స్వయంగా పరిశీలించాను. సూర్యలంక బీచ్ వద్ద శని, ఆదివారాలలో పర్యాటకుల కోసం ఈ క్యారవాన్ వాహనాన్ని ఉంచుతాం అని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా విద్యా శాఖలో అక్రమాలపై విద్యార్థి యువజన సంఘాల నిరసన



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** ఆర్.సి.యం ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులు భర్తీలో రోస్టర్ నిబంధనలు కానీ నోటిఫికేషన్ నిబంధనలు కానీ పాటించకుండా అక్రమ పద్ధతిలో కోట్ల రూపాయల దండుకొని ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి పాల్పడిన ఆర్సిఎం డయాసిస్ డీజీఎం జాన్స్ చిట్టురు పై జిల్లా గత ఆర్జేడి పై జిల్లా విద్యాశాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులతో అరెస్టు చేయాలనీ, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని, ఈనెల 7వ తేదీన చలో సెక్రటేరియట్ పిలుపునిస్తున్నామన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని ఆర్ సి ఎం డయాసిస్కు సంబంధించిన ఎయిడెడ్ పాఠశాలలలో ఎటువంటి నోటిఫికేషన్ పాటించకుండా ఒక్కసారి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి వివిధ దఫాలుగా నాన్ లోకల్ వారిని ఉపాధ్యాయులుగా నియమించిన సంఘటనలు ఒక్కొక్క పోస్టుకు ప్రస్తుతం పని చేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులతో 13 లక్షల నుండి 36 లక్షల రూపాయలు రాబట్టి దాదాపు 6 కోట్ల 7 లక్షల రూపాయలను వసూలు చేసి అప్పనంగా అక్రమ మార్గంలో వచ్చిన డబ్బులను ఆర్సిఎం డయాసిస్ డిజిఎం జాన్సన్ చిట్టూరి ప్రాంతీయ సంయుక్త పాఠశాలల విద్య శాఖ అధికారి ఆర్జేడి గత డీఈవోలు డిప్యూటీ డిఇఓ అక్రమ సంపాదన పంచుకోవడం జరిగిందని, ఎటువంటి నోటిఫికేషన్లు రోస్టర్ విధానము నాన్ లోకాలిటి పాటించకుండా అక్రమ పద్ధతిలో పోస్టులను భర్తీ చేయడం జరిగిందని ప్రస్తుత డీఈవో శంషుద్దీన్ విద్యార్థి సంఘాలు చేసిన ఫిర్యాదులను పరిశీలన చేసి కమిటీలను ఏర్పాటు చేసి ఇందులో చాలా అవకతవకలు జరిగాయని ఈ పోస్టులను రద్దు చేస్తామని నోటిఫికేషన్లో కూడా రద్దు చేస్తామని వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. కానీ విద్యార్థి సంఘాలుగా మేము జిల్లా పరిపాలన అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ట్రెజరీ అధికారులకు ఫిర్యాదులు ఫిర్యాదు చేస్తే ఒక చోట ఉద్యోగం చేస్తూ మరొకచోట జీతాలను పొందడం జరుగుతుందని అటువంటి జీతాలను నిలుపుదల చేస్తామని డిఈఓ గారు ఉత్తర్వులు ప్రకారము ప్రతి ఒక్క ట్రెజరీ నందు జీతాలను ఆపుతామని జిల్లా డిటిఓ గారు తెలియజేయడం జరిగింది అలాగే టెట్ క్వాలిఫై లేకున్నా విద్యా అర్హతలు లేకున్నా క్రిస్టియానిటీ కొటాలో చాలామందికి పోస్టులు కేటాయించడం జరిగిందని సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న జాన్సన్ చిట్టూరి అప్పటి డీఈఓ లపై ఆర్జేడి పై చర్యలు తీసుకోవాలని వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని మూడుసార్లు నాన్ లోకల్ కు నోటిఫికేషన్ ద్వారా భర్తి చేయవలసిన పోస్టును ఒక్క నోటిఫికేషన్తోనే నాన్ లోకల్ చిత్తూరు వారికి పోస్ట్ కేటాయించిన ఘనత డీజీఎం జాన్సన్ చిట్టూరు గారికి దక్కుతుందని ఈ విషయాలపై ఈ నెల ఏడో తేదీన చలో సెక్రటేరియట్ భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి రాష్ట్ర విద్య కమిషనర్ కోన శశిధర్ దృష్టికి రాష్ట్ర డిజిపి దృష్టికి తీసుకెళ్లి ఏదైతే రోస్టర్ పాటించడంలో నోటిఫికేషన్లు పూర్తి చేయడంలో అక్రమాలకు పాల్పడిన కడప జిల్లాకు సంబంధించిన ఆర్ సి యం డయాసిస్ యాజమాన్యంపై అందుకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు కృషి చేయడానికి ముందుకు రావాలని కోరడం జరుగుతుందని అలాగే మరికొన్ని పోస్టులను భర్తీ చేస్తామని తప్పుడు సంకేతాలు ఇస్తున్న జాన్సన్ చిట్టూరి పై డయాసిస్ యాజమాన్యం తగిన చర్యలు తీసుకొని అతన్ని పోలీస్ కస్టడీకి అప్పగించాలని ఈ సందర్భంగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థి యువజన నాయకులు ఓబులేసు కత్తి, జయరాజ్, బందెల ఓబులేష్,బయన్నలు ఒక ప్రకటనగా తెలియజేశారు.


# పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలి

**50 సంవత్సరాలు పూర్తిఅయిందనే సాకుతో తొలగించడం దుర్మార్గం**

**కలెక్టర్ ను కలిసిన శానిటేషన్ వర్కర్స్**

**వర్కర్లను ఇంటికి పంపే నిబంధనలు తొలగించండి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**రాయచోటి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** జిల్లాలోని మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో (జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి) లో గత 20 సంవత్సరాలుగా ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్న పారిశుద్ధ కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తయిందని సాకుతో వారిని ఇంటికి పంపే నిబంధనలు తక్షణమే తొలగించి పారిశుధ్య కార్మికులను యధావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు ఆ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి పారిశుద్ధ కార్మికులతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో రోగులకు సేవలు అందిస్తూ పని చేశారని, అలాంటి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాల్సింది పోయి, అందుకు విరుద్ధంగా 50 సంవత్సరాలు పూర్తయిందని సాకుతో పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులను తొలగించడం అన్యాయం అని ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. బుడుగు బలహీన వర్గాల కుటుంబాలను చెందిన పారిశుద్ధ్య కార్మికులకు అన్యాయం చేసి ఇంటికి పంపాలని చేస్తే ఊరుకోమని అలాంటి కార్మికుల కడుకుకొట్టే నిబంధనలు పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ మానుకోవాలని లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పద్మావతి ఏజెన్సీ కి వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక మదనపల్లి శాసనసభ్యులు ఏజెన్సీ వారితో మాట్లాడి పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు వీధిన పడకుండా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి పార్వతి, అలివేలు, కృష్ణవేణి, చోటీమ,లలిత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు లో కరుడు గట్టిన నేరగాడు గోని రాము పై (ప్రివెంటివ్ డిటెన్షన్)యాక్ట్

**అక్టోబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నవాబుపేట పోలీసు స్టేషన్ లో రౌడీ షీట్..2 హత్య లు,6హత్యాయత్నం కేసులు,2దారి దోపిడీ,2 దొంగతనం కేసులు,3 రక్త గాయం చేసిన కేసులు, మొత్తం 15 కేసుల్లో ముద్దాయి గోని రాము అనే రౌడీ షీటర్ పై పిడి యాక్ట్ ప్రయోగం చేసిన జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల రౌడీలకి ఓ వార్నింగ్. జిల్లాను ప్రశాంత జిల్లాగా ఉంచడమే తమ ధ్యేయం. తరచూ నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ చట్టం క్రింద కేసు నమోదు. ప్రజాశాంతికి భంగం కలిగించిన వారి పై పి.డి చట్టం. రౌడీ, ల ప్రవర్తనలో మార్పు లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపైనా యాక్ట్ నమోదుకు రంగం సిద్ధం. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించేది లేదు. వారిపై యాక్ట్ ఓపెన్ చేస్తాము. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని హెచ్చరికలు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులందరము విధులు నిర్వహిస్తున్నామని, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో గోని. రాము పై యాక్ట్ ప్రయోగిస్తున్నట్లు జిల్లా యస్.పి. గారు తెలిపారు.

**పిడి యాక్ట్ ప్రయోగించిన వారి వివరాలు:**

గోని రాము, తండ్రి తిరుపాలు, వయస్సు 26 సం.లు, కులం– మాల, వృత్తి: రౌడీయిజం, నివాసము: స్వస్థలము– అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వరపురం, ప్రస్తుతము వుడ్ హౌస్ సంగం, నెల్లూరు నగరము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. ఇతనిపై నవాబ్ పేట పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ మరియు 2–హత్య, 6– హత్యాయత్నం కేసులు, 2–దారి దోపిడీ, 2–దొంగతనం కేసులు, 3–రక్త గాయం చేసిన కేసులు, మొత్తం అతనిపై 15 నేరములలో ముద్దాయిగా ఉన్నాడు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి. గారు మాట్లాడుతూ జిల్లాను ప్రశాంతమైన జిల్లాగా ఉంచడమే తమ ధ్యేయమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నేర స్వభావాన్ని కొనసాగిస్తూ పదే పదే నేరాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని, పీడి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. యాక్ట్ అమలు చేస్తే జైలు జీవితం గడప వలసి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని, చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నేరస్తుడిపై పటిష్ఠ నిఘా నిరంతరం ఉంటుందని, చట్టవ్యతిరేకమైన కార్యకలా పాలకు ఎవరు పాల్పడినా వారిపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా మీ పిల్లలకు మంచి తండ్రిగా ఉండేలా ప్రవర్తించాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని రౌడీ షీటర్లు, పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వారిని హెచ్చరించారు. మీ ప్రాంతాలలో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే సదరు సమాచారాన్ని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



## అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**రాయచోటి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** నేడు శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు కలెక్టర్ గారితో చర్చించారు.

## దసరా ముగింపు ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు పర్యవేక్షించిన డిఎస్పీ భావన



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** ప్రొద్దుటూరు పట్టణం లో దసరా ఉత్సవాల నేపథ్యంలో గురువారం రాత్రి బందోబస్తు పర్యవేక్షించిన ప్రొద్దుటూరు డి.ఎస్పీ శ్రీమతి పి.భావన. ప్రొద్దుటూరు పట్టణం లో దసరా ఉత్సవాల నేపథ్యంలో గురువారం రాత్రి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపు, తొట్టి మెరవణి సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డి.ఎస్పీ శ్రీమతి పి. భావన బందోబస్త్ ను అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో డి.ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎక్కువగా మహిళలు హాజరైన నేపథ్యంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. సి.సి కెమెరాల ఏర్పాటు తో పాటు క్రైమ్ పార్టీలతో నిఘా ఉంచారు.

## మొలకలచెరువులో కోటికి పైగా విలువ చేసే అక్రమ మద్యం తయారి డంప్ సీజ్

**కల్తీ మద్యం తయారు చేసే యంత్రాలు, ముడిసరుకు సహా తొమ్మిది మంది అరెస్ట్**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం తయారు చేస్తున్న డంపును ఎక్సైజ్, స్థానిక పోలీసులు సీజ్ చేశారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లె నియోజకవర్గం, మొలకలచెరువులో రూ. కోటికి పైగా విలువ చేసే అక్రమ మద్యం తయారీ డంప్ ను ఎక్సైజ్ అధికారులు శుక్రవారం కనుగొన్నారు. స్థానికంగానే పెద్ద ఎత్తున నకిలీ మధ్యాన్ని తయారు చేస్తున్న 9 మందిని పట్టుకున్నారు. 9 మందిని ఎక్సైజ్, స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన అక్రమ మద్యం, తయారీకి వినియోగించే యంత్రాలు, ముడిసరుకు సీజ్ అయ్యాయ

## పోలవరం పంచాయతీలో 156వ గాంధీ జయంతి వేడుకలు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పోలవరం గ్రామపంచాయతీలో ఆవరణలో సర్పంచ్ పొడుం. పుష్ప, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాసులు, పాల్గొన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనతరం పలువురు గాంధీజీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు అలాగే గ్రామ సభను నిర్వహించామని పంచాయతీ సెక్రటరీ వై కొండలరావు తెలియజేశారు. ఈ గ్రామసభలో వివిధ అంశాలపై మాట్లాడారని ఆయన తెలిపారు. అనంతరం ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ...భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలన్నారు. అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత దేశం సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వై. కొండలరావు, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, సొసైటీ అధ్యక్షులు కొణతాల. ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, కరిబండి. నాగరాజు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పోతుల. శ్రీను, నల్ల. రాంబాబు,జనసేన టౌన్ ప్రెసిడెంట్ అనిశెట్టి. రదయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ బాబు, ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ వై. కొండలరావు, వార్డు మెంబర్లు మంగిన. వెంకటరమణ, ( కొండ) పట్నాల. నారాయణరావు, అక్క బత్తుల. రాజు, సిద్ధన వెంకటరత్నం, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వ పథకాలు ఆపితే ఊరుకోం"

**అక్టోబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం, మొగళ్లూరు, నావూరుపల్లి, తాటిపర్తి, మహమ్మదాపురం గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో పక్షపాత వైఖరి ప్రదర్శిస్తే ఊరుకోం. తెలుగుదేశం నాయకులు సంక్షేమ పథకాలను చంద్రబాబు జేబులో నుండి ఖర్చు చేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలు కట్టే పన్నులతో నడిచే ప్రభుత్వం, విధి విధానాలను అనుసరించి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి. నావూరుపల్లి గ్రామానికి చెందిన చొప్ప రాజమ్మ పెన్షన్ నిలిపివేయడం దారుణం. చొప్ప రాజమ్మకు పెన్షన్ నిలిపివేయడంతో హైకోర్టును ఆశ్రయించడంతో, హైకోర్టు బకాయిలతో సహా పెన్షన్ మొత్తాన్ని ఇవ్వాలని ఆదేశించడంతో, విధిలేక ఈ నెల ఒకటో తేదీన పెన్షన్ అందించారు. అధికారులు ఎవరైనా తెలుగుదేశం నాయకుల మాటలు విని ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందించలేదో, మా ప్రభుత్వం రాగానే విచారణ జరిపించి, కఠిన చర్యలు చేపడుతాం. పక్షపాత వైఖరితో ప్రవర్తిస్తున్న అధికారులను ఎవ్వరినీ విడిచిపెట్టం. అధికారులు తప్పు చేస్తే దండన ఎంత సీరియస్ గా ఉంటుందో, రాబోవు రోజుల్లో అధికారులకు అర్థమవుతుంది. ప్రభుత్వ పథకాలు, అర్హత కలిగిన ఎవరికైనా అందకపోతే, మా దృష్టికి తెస్తే, న్యాయస్థానాలను ఆశ్రయించి, అమలు చేయిస్తాం. సర్వేపల్లి నియోజకవర్గంలో సర్వం దోపిడిమయం తప్ప, అభివృద్ధి, సంక్షేమ జాడే కనిపించడం లేదు. ప్రజల సర్వస్వం దోచుకుంటున్న సోమిరెడ్డి, చేసిన ఘనకార్యం ఏమిటంటే, సర్వేపల్లిలో చేస్తున్న అవినీతి, అక్రమాలను అడ్డుకున్నానని నన్ను జైలుకు పంపడం తప్ప, మరొకటి కనిపించడం లేదు.ప్రజలతో మమేకమవ్వడం, ప్రజలతోనే మెలగడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ, అండగా నిలవడమే మా లక్ష్యం.



# పెండింగ్ లో వున్న ఎస్సీ.ఎస్టీ సబ్సిడీ రుణాల మంజూరుకై సోమవారం 6,తేదిన చలో మంగళగిరి

ఎస్సీ ఎస్టీ హైర్ బస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆర్,యన్ రాజారాష్ట్ర నాయకులు రామూర్తి నాయక్ దేవదానం పిలుపు

**వైఎస్ఆర్ కడప జిల్లా అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కడప నగరంలోని ఎస్సీ ఎస్టీ హైర్ బస్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం లో వారు మాట్లాడుతూ అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం జగనన్న బడుగు వికాసం పేరుతో ఎస్సీ ఎస్టీలను అన్ని రంగాళల్లో ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపిస్తామని సంవత్సరములోపే సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని చెప్పడంతో ఎస్సీ ఎస్టీలు అది నిజమని నమ్మి ఆనాడు ఆర్టీసీ లో టెండర్ వేయడం జరిగింది టెండర్ లో హైర్ బస్సు లు రావడంతో అప్పు సప్పులు తెచ్చిపెట్టి ఆర్టీసీలో బస్సులు పెట్టిన పరిస్థితి సబ్సిడీ వస్తుందని నమ్మకంతో ఇంట్రెస్ట్ ల పేరుతో అప్పులు తీసుకుని వచ్చి నాటి నుంచి నేటి వరకు బస్సులను తిప్పుతా ఉన్న పరిస్థితి కొంతమంది కి ఆ అప్పులు కూడా పుట్టక బస్సులు తిప్పలేని పరిస్థితిలో వాటి లోన్లు కట్టలేక బ్యాంక్ వారు అ బస్సు లను సీజ్ చేసి తీసుకెళ్లిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో వుంది అని వారు ఆవేదన వ్యక్తం చేసారు, ఆనాడు 2021 కి అప్పుటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి నాటికి నాలాగూ సంవత్సరాలు పూర్తయిన పరిస్థితి ఏర్పడుతావుంది రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఈదో వేస్తాం అదో వేస్తామని మంత్రులు కల్లబొల్లి మాటలు చెప్తూ ఎస్సీ ఎస్టీలను పారిశ్రామిక వంతులుగా చేస్తాము అని చెప్పి తీరా చూస్తే మోసం చేస్త ఉన్న పరిస్థితి ఏర్పడతా ఉంది కానీ ప్రభుత్వాలు చెప్పిన మాటలు విని మమ్మల్ని పారి శ్రామిక కూడా అప్పులు సప్పులు తెచ్చి అవి సరిపోక ఇంట్లో ఉన్న అరకురా బంగారాన్ని కూడా అమ్ముకొని ఇంటి స్థలల డీపరాలను కూడా తాకట్టు పెట్టుకున్న పరిస్థితి ఉంది తెచ్చుకున్న అప్పులకు ఇటు ఇంట్రెస్ట్ లు కట్టలేక అటు బస్సు ల లోన్లు కట్టలేక వాటిని నిలుపుకొక బతుకు భారమై బస్టాండ్ పాలైన పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎస్సీ ఎస్టీలదని వారు తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మంత్రులు కాకుండా డైరెక్ట్ ముఖ్యమంత్రి గారె మా బాధలు మా కష్టాలు మా ఆవేదనను అర్థం చేసుకుని మాతో సంప్రదింపులు జరిపి వీలైనంత త్వరగా సబ్సిడీ రుణాలపై ప్రకటన చేసి మంజూరు చెయ్యాలని సోమవారం 6,వ తేదీన ఎస్సీ ఎస్టీ ఐర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ నాగ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం ముట్టడి కై జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ ల హైర్ బస్సు ఓనర్స్ అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ వారు తెలిపారు కార్యక్రమాల్లో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# హౌసింగ్ ఏఈ రామకృష్ణ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని నల్ల కండువాతో గాంధీ విగ్రహం వద్ద మిడతల రమేష్ నిరసన

**అక్టోబర్ 3 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** అవినీతి అధికారులపై చర్యలు వదిలేసి నిజాయితీపరుల సస్పెన్షన్కు బిజెపి నేత మిడతల రమేష్ హౌసింగ్ కార్యాలయంలో గాంధీ బొమ్మ వద్ద బైటయించి నిరసన తెలిపారు . హౌసింగ్ శాఖ లో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోమని 3 సంవత్సరాలుగా కోరుతున్నాం. నెల్లూరు అర్బన్ లేఔట్ లో అవినీతి అక్రమాలకు కర్త కర్మ క్రియ ఆనాటి డి ఈ - దయాకర్. అవినీతి పరులను కాపాడే హెడ్ ఆఫీస్ లో ఉన్న ఎస్సీ జయరామాచారి పై చర్యలు తీసుకోమని స్పష్టంగా డిమాండ్ చేసాము. వరుస విజిలెన్స్ దర్యాప్తులు జరిపి అవినీతిపరులను గుర్తించారు. అయితే అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా నిజాయితీకి మారుపేరుగా ఉన్న ఏఈ రామకృష్ణను ఎండి సస్పెండ్ చేయడమే కాకుండా మా పిటిషన్ మేరకని సస్పెండ్ ఆర్డర్లో పేర్కొన్నారు. రాష్ట్ర హౌసింగ్ చీఫ్ అధికారి బినామీగా తన బంధువులు కాంట్రాక్టర్లు చేత కావలి మెగా లేఅవుట్ లో అవినీతి అక్రమాలతో నిర్మాణాలన్నీ కూడుకుని ఉన్నాయి. పునాదులలో 9 పిల్లర్స్ వేయాల్సి ఉంటే కావలి లే అవుట్ లో 6 పిల్లర్లు మాత్రమే వేశారు. కాసులకు కక్కుర్తి పడి అధికారులు దగ్గరుండి కీలకమైన సెంటర్ పిల్లర్లు వేయకుండా కాంక్రీట్ బీమ్ లేకుండా గృహ నిర్మాణాలు చేశారు. ప్రమాదకరంగా10 వేల గృహాలకు సెంట్రల్ పిల్లర్ లేకుండా చేసిన నిర్మాణాలు కు బాధ్యులెవరని రమేష్ నిరసన సందర్భంగా ప్రశ్నించారు. 100 కోట్లమేర కావలి లేఔట్ లో అవినీతి అక్రమ నిర్మాణాలు జరిగాయి. వారిపై చర్యలు తీసుకోకుండా ఎటువంటి ఆరోపణలు లేని ఏఈ రామకృష్ణపై సస్పెన్షన్ విధించడం జిల్లాలో సంచలనంగా మారింది. సాధారణ ప్రజలు. పాత్రికేయులు. రాజకీయ పార్టీలలో ఉన్నవారు రామకృష్ణను సస్పెండ్ చేయడంలో ఘోర తప్పిదం జరిగిందని అంటున్నారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి. నిజాయితీపరుడైన జై రామకృష్ణ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి. అందుకోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదినారాయణ , ఏ వి సుబ్బయ్య, లక్ష్మణరావు, టి శ్రీనివాసులు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా జరిగిన ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలు

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** దసరా ఉత్సవాల నిర్వహణలో దేశ వ్యాప్తంగా రెండవ మైసూరుగా ఖ్యాతిగడించిన ప్రొద్దుటూరులో దేవీశరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రోజూ ఓ అలంకరణలో అగుపించే అమ్మవారిని దర్శించడం ఒక ఎత్తైతే అన్ని ఆలయాల అమ్మవార్లను ఒకే చోట దశమినాడు శమీదర్శనం లో దర్శించడం మరింత ప్రత్యేకత, విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు పట్టణంలో గురువారం సాయంత్రం శమీదర్శన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విజయానికి, సకలశుభాలకు, సిరిసంపదలకు చిహ్నమైన శమీ వృక్షాన్ని విజయదశమి రోజు దర్శించి పూజలు నిర్వహిస్తే శుభప్రదమని దశమినాడు ఈ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వాసవిమాత అమ్మవారి ఉత్సవమూర్తిని కన్నులవిందుగా పట్టువస్త్రాలతో, పూలతో, పుత్తడి ఆభరణాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చి కొర్రపాడురోడ్డులోని శ్రీ వాసవీ శమీవృక్ష మండపంలో శమీదర్శన మహోత్సవం చేయించారు. శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవాలయం, రాజరాజేశ్వరి ఆలయం, ఆగస్త్యేశ్వరాలయం, ఆత్మా రామ స్వామి, సత్య నారాయణ స్వామి, విజయ నగరంవీధిలోని చౌడేశ్వరీదేవి, పెద్దమ్మతల్లి తదితర ఆలయాల వారు కొర్రపాడు రోడ్డు మిల్లులోని శమీవృక్షం వద్ద దర్శనం చేశారు. కేరళ సింగారిమేళం, డిస్కోలైటింగ్, కళాకారుల నృత్య ప్రదర్శన, బాణసంచా పేలుళ్లు, విద్యుత్ ఆర్చీల వెలుగులు, మంగళ వాయిద్యాల సందడి శమీ దర్శనానికి ప్రత్యేక ఆకర్షణగా భక్తులు అమ్మవారి పాదాల చెంత శమీ వృక్ష పత్రాలను వేసి తమను కాపాడమని, సర్వశుభాలు అనుగ్రహించాలని వేడుకున్నారు. ఒకరికొకరు శమీ వృక్ష పత్రాలను ఇచ్చి శుభాలు కలగాలని కోరుకున్నారు. అన్ని ఆలయాల స్వామివారి, అమ్మవారి ఉత్సవ మూర్తులు శమీదర్శనం కోసం కొర్రపాడు రోడ్డుకు చేరడంతో ఆప్రాంతం భక్తసంద్రంగా మారింది. పాలిటెక్నిక్ కళాశాల నుంచి శివాలయం వరకు భక్తులతో కిటకిటలాడింది. నిలిచాయి. శమీ దర్శనానికి వెళ్తున్న రాజరాజేశ్వరీ దేవి, శమీ దర్శనానికి వెళ్తున్న అగస్త్యేశ్వ రాలయ శివపార్వతులు.




## చేగొండపల్లి పంచాయతీ గ్రామసభలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి,,

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీలో సచివాలయంలో గురువారం సర్పంచ్ జారం. సీతారామలక్ష్మి, ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు.ముందుగా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. చేగొండపల్లి పంచాయతీ అభివృద్ధి గురించి, ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమాదేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుక.

గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. జోగాడ.



**పోడూరు,అక్టోబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో గురువారం మహాత్మ గాంధి జయంతి సందర్భంగా శ్రీమణ్యం జగ్గమ్మ వారి సత్రం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమి కొట్టిన సమర యోధుడు గాంధీ అని అన్నారు. అహింసా అనే సిద్దాంతాలను అనుసరించి సార్వభౌమ దేశం కోసం పోరాడటానికి భారతీయులను ఒక చోటకి చేర్చిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నియోజకవర్గ మున్సిపల్ విభాగం అద్యక్షులు జోగి వెంకటేశ్వరరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, జోగి నరశింహారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## హెల్త్ సెంటర్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి.



**పోడూరు, అక్టోబర్ 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)లో పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్లు గత ఐదు నెలలుగా బకాయి వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) మరియు ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) బకాయిలు చెల్లించక పోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా, కార్మికులకు వారి పారిశుద్ధ్య పనులకు సంబంధం లేని అదనపు పనులు (రోగులకు సెలైన్లు పెట్టడం, డ్రెస్సింగ్ చేయడం, కుట్లు వేయడం మరియు నర్సుల టిఫిన్లు తెచ్చే పనులు) అప్పగించడం వల్ల పని భారం మరింత పెరిగింది. కొత్త మరియు పాత ఆసుపత్రుల్లో మొత్తం 45 పడకలు ఉన్నప్పటికీ, 15 నుండి 16 మంది సిబ్బంది చేయవలసిన పనులను కేవలం 8 మంది మాత్రమే నిర్వహిస్తున్నారు ఈ సమస్యలపై శుక్రవారం ఉదయం సిహెచ్సి సూపరింటెండెంట్ కె. రాంబాబు కు కార్మికులు సమ్మె నోటీసు విడుదల చేశారు. ఈ సందర్భంగా, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) నాయకులు సమస్యలు తక్షణం పరిష్కరించమని సూచించారు. మరోవైపు, 14 రోజుల్లోపు (అక్టోబర్ 03, 2025 నుండి అక్టోబర్ 17, 2025 వరకు) సమస్యలు పరిష్కారం కాకపోతే, కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ సమ్మెకు సంబంధించిన బాధ్యత సూపరింటెండెంట్ మరియు జిల్లా అధికారులపై ఉంటుందని సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా స్పష్టం చేశారు.

## నూతన జిఎస్ టి తో రెడీ మేడ్ దుస్తుల పై ధరలు తగ్గింపు:

ఎంపీడీఓ బి కృష్ణమోహన్.




**ఆచంట అక్టోబర్ 3 ప్రజాజ్యోతి ప్రతినిధి :** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వస్త్రరంగంలో జిఎస్ టి రేట్లు తగ్గింపు వ్యాపారులకు,వినియోగ దారులకు కలిగే ప్రయోజనం అంశం పై ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.కృష్ణమోహన్ ట్లాడుతూ వస్త్ర రంగంలో ముఖ్యంగా రెడీ మేడ్ దుస్తుల పై నూతన జిఎస్ టి రేట్లు తగ్గింపు వలన నగదు అదా అవుతుందన్నారు. అంతేకాకుండా రోజువారి ఉపయోగించే అనేక వస్తువులపై జీఎస్టీ 0% లేదా 5% ఇప్పుడు ప్రధానంగా రెండు పన్ను స్లాబులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్లు వలన మహిళా సాధికారతకు వారి కుటుంబ భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా నిత్యవసరాలు, ప్యాకేజ్డ్ ఫుడ్, డైరీ అండ్ బేకరీ, ఆరోగ్య సంరక్షణ హెల్త్ కేర్, బేబీ డైపర్స్, సానిటరీ నాప్కిన్స్, ప్రయాణం చేయటంలోనూ హొటల్స్ లో బస వంటి వాటిలో జీఎస్టీ తగ్గింపు ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.తదనంతరం పాలకొల్లు వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ ఉషా సత్య దేవి మాట్లాడుతూ వ్యాపారులు జి ఎస్ టి ఫలాలు వినియోగదారులకు బదలాయించాలన్నారు.కార్యక్రమం అవగాహనలో భాగంగా కొన్ని దుస్తులు ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతి నిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిట్ సంస్థ పెద్ద బోగస్ నిక్కర్ స్కాం ఒక సృష్టి

**పెద్దిరెడ్డి కుటుంబం రాజకీయంగా బలమైన కుటుంబం**
**దేశంలోనే మూడవ స్థానంలో ముద్దాయి బాబు గారు**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**రాయచోటి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ముఖ్యమంత్రులలో18 కేసులు ఉన్న చంద్రబాబు గారు దేశంలోనే క్రిమినల్ కేసులలో ముఖ్యమంత్రుల్లో మూడవ స్థానం లో ఉన్నారు బాబు గారు. కానీ తెలుగుదేశం నాయకులు లేని నిక్కర్ స్కామ్ తయారుచేసి తప్పుడు కేసులు భరఇంచి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పైన వైయస్సార్ సిపి నాయకులపైన తప్పు చేశారని తప్పుడు కేసులు పెడుతూ ఈరోజు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు కూటమి ప్రభుత్వం నాయకులు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీసీ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. మీడియాతో మాట్లాడుతూ ఎన్నో కేసుల్లో ముద్దాయిగా ఉన్న బాబు గారిని కూటమి నాయకులు నాయకుడిగా పెట్టుకున్నారు కూటమి నాయకులు బాబు గారి పైన ఎన్నో పెండింగ్లో ఉన్న కేసులు స్కిల్ డెవలప్మెంట్. మద్యం కుంభకోణం. సైబర్ నెట్వర్క్. ఇన్నర్ రింగ్ రోడ్డు. ఇసుక కుంభకోణం. భూమి కుంభకోణం. ఇలా ఎన్నో కేసుల్లో స్టే తెచ్చుకొని కొన్ని కేసులు బెల్ తెచ్చుకొని బయట తిరుగుతున్నారు బాబు గారు. భారతదేశంలోనే అత్యధిక కేసులు కలిగిన నాయకులలో మూడో స్థానంలో ఉన్న బాబు గారు పెద్దిరెడ్డి కుటుంబాన్ని మరియు వైఎస్ఆర్సిపి నాయకుల పైన రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బరాయించి పైశాచిక ఆనంద పొందుతున్నారు. కూటమి నాయకులు. సిట్ అదో పెద్ద బోగస్ తిరుమల లడ్డు విషయంలో కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం అయినటువంటి లడ్డులో కల్తీ జరిగింది అని తప్పుడు ప్రచారం చేసి శ్రీ వెంకటేశ్వర స్వామిని వాడుకున్నవారు బాబు గారు దానిపైన సిట్ ఇంకోరివేసి తప్పుడు కేసు కట్టి కోర్టులో కూడా మొట్టికాయ వేయించుకున్నారు బాబు గారు అలాగే లేని నిక్కర్ స్కామిని ఉన్నదానిగా సృష్టించి ఈ కేసులో కూడా కోర్టులో మొటికాయలు వేయించు కుంటున్నారు ఇంత జరుగుతున్న కొంచెం కూడా నిస్సిగ్గుగా మల్ల తన పచ్చ ఛానల్ ల ద్వారా పచ్చ పత్రికల ద్వారా జరిగినట్టు సృష్టించుకుంటూ ప్రచారం చేసుకుంటూ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సమయాన్ని వృధా చేస్తున్నారు కూటమి నాయకులు. ప్రజలకు చెప్పిన వాగ్దానాలు నెరవేర్చకపోగా తప్పుడు కేసులు బరాయిస్తూ. రాజకీయం చేస్తున్నారు బాబు గారు అని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు యాదవ్. జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ శుభవాసి శ్యాం కుమార్. కూటమి ప్రభుత్వం పైన ధ్వజమెత్తారు.

# సమాజ భాగస్వామ్యం తోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం





సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందెల్లపల్లి గ్రామమునందు సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య,మెదడువాపు జ్వరాలను నియంత్రణ . వ్యాప్తి ని అరికట్టవచ్చు అని సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు గ్రామం లో ఫ్రైడే డ్రై డే ల భాగంగా స్థానిక పి. హెచ్. సి సిబ్బంది తో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జి. జయరామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదంమలేరియావ్యాధిని .తీవ్రజ్వరం, చలి, తలనొప్పి,నీరసం,వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకుతిప్పలేక పోవడం,శరీరం పై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు అని తెలియజేశారు. నివారణా చర్యలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చెత్త దిబ్బలు ఊరికి దూరంగవేసుకోవాలి. .పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి..ధోమతెరలు వాడాలి.కిటికీలకు మెష్ కొట్టించాలి ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. ప్రజలు వేసవిలో నీటి సమస్య వల్ల నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టడం జరుగుతుంది. కావున ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలి. ఈ కార్యక్రమం లో పి. రవీంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్. ఓబిలేష్. ఆరోగ్య కార్యకర్తలు యం సుభాషిణి, కె శైలజ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకంపై ఆధారపడిన రైతులందరూ జిఎస్టి 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలి

**జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కోసమే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం**
**జీఎస్టీ 2.0 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8000 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుంది**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం పై ఆధారపడిన రైతులందరూ జిఎస్టి 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గుర్రంకొండ లోని ఎంపీడీవో కార్యాలయంలో... వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం రంగాలకు సంబంధించిన ఫర్టిలైజర్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, తదితర వస్తువులపై జిఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు.. ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టే వారే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు... బిస్కెట్ నుండి పెద్ద వాహనాల కొనుగోలుదారులు మరియు సేవలు వినియోగించుకునే వారందరూ జిఎస్టి పన్నును కడతారని జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతు న్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ తదితరులు వారి శాఖలకు సంబంధించి వివిధ రకాల వస్తువులు మరియు సేవలు వినియోగంపై జిఎస్టి 2.0 వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. గుర్రంకొండ మండల ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జిఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గుర్రంకొండ మండల తాసిల్దార్, ఎంపీడీవో, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పొలతల మల్లేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ లభించాలి

**వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**వైఎస్ఆర్ కడప జిల్లా అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పొలతల మల్లేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ లభించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం పెండ్లిమర్రి మండలం పొలతలలోని మల్లేశ్వర స్వామి వారిని,అక్క దేవతలను వైఎస్ఆర్ సిపి నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు.ఆలయ పూజారులు వారిచేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి, తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. లక్కిరెడ్డిపల్లె మండలం బి ఎర్రగుడి గ్రామం కు చెందిన వాటర్ షెడ్ చైర్మెన్ తోపిరెడ్డి మల్ రెడ్డి ఆలయ ప్రాంగణంలో ఇచ్చిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొనారు . ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి కృపతో వర్షాలు సంవృద్దిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,ఎంపీటీసీలు శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ లు , మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి, దిన్నెపాడు వైఎస్సార్సీపీ నాయకులు గజేంద్ర రెడ్డి, వైఎస్సార్సీపీ స్టేట్ బీసీ యువ నాయకులు రమేష్, శివమల్లప్ప నాయుడు, మహేష్, షౌకత్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ఎంపీడీవోగా బాపూజీ పట్నాయక్



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాపూజీ పట్నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గత మూడు మాసాలుగా మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ థామస్ రాజా ఇన్చార్జి ఎంపిడిఓ గా కొనసాగారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న బాపూజీ పట్నాయక్ పదోన్నతి పై తంబళ్లపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఏవో థామస్ రాజా, టిడిపి నాయకులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మానించి స్వాగతించారు. తంబళ్లపల్లె మండలాన్ని ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, అధికారుల సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, సుధాకర్ రెడ్డి, పూల వెంకటరమణ, శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది ఖయూం, నాగేంద్ర, పద్మావతి, భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మినూరు ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ తో చర్చించినట్లు తెలిపారు. టెక్స్ టైల్ పార్క్, ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు గాజులదిన్నె ప్రాజెక్టు నిర్వహణ, పూర్తికి నిధుల కేటాయింపుపై చర్చించాని వెల్లడించారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ని కోరానన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి:



**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**

**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** మండల కేంద్రంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయ్ మాధవరావు ఆధ్వర్యంలో నందవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామికి తెల్లవారు జామున నుండి ఆకు పూజ,పంచమృతం,అభిషేకం మొదలగు పూజలు నిర్వహించామని, అలాగే 500 మంది కుటుంబాలకు వస్త్ర పంపిణీ, 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు,దసరా ఉత్సవాలలో భాగంగా వంశపారంపరంగా దేశాయ్ కుటుంబం పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి చివరిగా షమీ వృక్ష పూజ నిర్వహించామని, పురవీధుల గుండా తాల మేళలతో అంగరంగ వైభవంగా తిరిగి స్వగృహానికి పల్లకి ఉత్సవ మూర్తిని తీసుకొని వస్తామని తెలిపారు..వస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశాయ్ కుటుంబం, భీమసేన రావు, నారాయణరావు, ఉపేంద్రరావు, కేశవరావు, కృష్ణమూర్తి,కిషోర్, జయతీర్తులు, వాసుదేవా, శ్రీనిధి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోటేకల్ మరియు గుడికల్ గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన:

**ఎం శివశంకర్.**



**ఎమ్మిగనూరు మండలం ప్రజా జ్యోతి(అక్టోబర్03):** వ్యవసాయ శాఖలో అమలవుతున్న వ్యవసాయ యంత్ర పరికరాలు వాటిపై జిఎస్ట తగ్గుదల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించీని వ్యవసాయ అధికారులు ఎం శివశంకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం నిత్యము వాడుకునే నిత్యవసరలుతో సహా మరియు వ్యవసాయ శాఖలో యంత్ర పరికరాలు, బయోపిస్టిసైడ్స్ మీద కూడా తగ్గింది వాటిని గురించి జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతం తగ్గించారు, దీనివల్ల దాదాపుగా 7 శాతం రైతుల మీద భారాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి నాగరాజు దేవరాజు మరియు గ్రామ రైతులు ఏఈవోలు వినోద్, నరసింహుడు, విఏఏలు హిమబిందు ,నరసప్ప పాల్గొన్నారు.

# చంద్రబాబు రాకతో...విజయవాడ కళ కళ






ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:( అక్టోబర్ 03,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వంతల వెంకట కృష్ణ ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ, దసరా నవరాత్రుల్లో సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాకతో విజయవాడ కళకళలాడిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ" సారధ్యంలో "విజయవాడ ఉత్సవ్" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విచ్చేయడం ఆనందదాయకం అని,విజయవాడ ఒకనాడు కళలకు సాహిత్యం తో పాటు ఎన్నో విషయాలకు కేంద్ర బిందువుగా ఉందని,ఉమ్మడి ఏపి రాజధాని హైదరాబాద్ అయిన తర్వాత కాలానుగుణంగా కొన్ని బెజవాడకు దూరమయ్యాయన్నారు .కానీ ఇప్పుడు విభజించబడిన ఆంధ్రప్రదేశ్ ఏపీ రాజధాని అమరావతిని కేంద్రంగా చేసుకొని బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రారంభమైన ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్... నాయకత్వంలో భారతదేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని,ఎన్ని కుట్రలు పన్నినా, వాటిని అధిగమించి ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో ముందుకు కొనసాగు తుంద న్నారు. అలాగే రాజధాని అంటే అమరావతి.... ఒకటే కాదు గుంటూరు నుంచి విజయవాడ వరకు ఉన్న ప్రాంతమంతా రాజధానే ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం ప్రాంతాన్ని కూడా విజయవాడలో అంతర్భాగం చేసినందుకు కృతజ్ఞతలని, ఎంపీ చిన్ని విజయవాడలో స్థలాభావం రీత్యా ఎగ్జిబిషన్ కోసం గొల్లపూడిలో భూములు కావాలని అడిగితే తను సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు కి ఈ బాధ్యతలు అప్పగించిన ఒక పూటలోనే 70 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న ఈ భూములను ఎగ్జిబిషన్ కి ఇచ్చిన రైతులకు ధన్యవాదాలన్నారు. తొలిసారిగా ఈ ఏడాది ప్రారంభమైన విజయవాడ ఉత్సవ్ రాబోయే కాలంలో కూడా మరింత అంగరంగ వైభవంగా మనమంతా జరుపుకోవాలని, దసరా ఉత్సవాలు అంటే మన భారతదేశంలో మైసూరు, హౌరా నగరాలే కాకుండా విజయవాడ గుర్తుకు రావాలని, విజయవాడ నగరం మరింత ప్రాముఖ్యతను సంతరించు కోవాలన్నారు. అనంతరం గొల్లపూడిలోని ఎక్స్పోను ఎగ్జిబిషన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తిలకించారు. ఈ కార్యక్రమంలో...విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం







**బద్వేల్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** భగత్ సింగ్ జయంతి మరియు దసరా పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ అధ్వర్యంలో బద్వేలులో కడప జిల్లా స్థాయి భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని గురువారం నాడు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ నందు ఫైనల్ మ్యాచ్ విజయవంతంగా జరిగిందని విన్నర్స్,రన్నర్స్ కు బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి, బద్వేలు అర్బన్ సిఐ లింగప్ప డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ లు కప్పులు, మెడల్స్, ప్రైజ్ మని విన్నర్ కు 15000,రన్నర్ కు 10000 ఇవ్వడం జరిగింది. గురువారం నాడు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ నందు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన టోర్నమెంట్ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి, అర్బన్ సిఐ లింగప్ప లు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంచే క్రీడలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకత్వానికి అభినందనలు అన్నారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సన్మార్గంలో పుట్టిన దేశానికి,ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు, ఖ్యాతిని తేవాలని అన్నారు. ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా యువత ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను తరిమి కొట్టాలని ఆ శక్తి ఒక యువతకి మాత్రమే ఉందన్నారు. యువత మున్సిపల్,, పోలీసు శాఖ కలిసి బద్వేలు అభివృద్ధికి పాటుపడదామని యువత కలసి రావాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ధృడత్వానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ముడియం.చిన్ని,వీరణాల.శివకుమార్ లు మాట్లాడుతూ డివైఎఫ్ఐ నిరుద్యోగ సమస్య పై పోరాడుతూ అందరికీ విద్యా,అందరికీ ఉపాధి లక్ష్యం కోసం పని చేస్తుందన్నారు. మహనీయుల, స్వతంత్ర్య సమర యోధులు జయంతులు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు,క్రీడా పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే దేశ స్వాతంత్ర్యం కోసం అమరుడైన విప్లవ యువ కిషోరం షహీద్ భగత్ సింగ్ జయంతి,చెడు పై మంచి సాధించిన దసరా పండుగను పురస్కరించుకొని బద్వేలు లో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. టోర్నమెంటు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో జరిగిందని పాల్గొన్న క్రీడా కారులందరికీ అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. రాబోవు రోజులకు డివైఎఫ్ఐ యువజన సమస్యల పై పోరుబాట పడుతుందని ఈ పోరాటంలో యువత అందరూ కలిసిరావాలని పిలుపు నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి సుధాకర్ సురేష్ నాగేంద్ర సుబ్రహ్మణ్యం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.



**అక్టోబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శుక్రవారం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలో రిజర్వాయర్లు, చెరువుల్లో సాగునీటి నిల్వలు, ఇరిగేషన్ పనుల మరమ్మతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నందున అన్ని మేజర్, మైనర్ చెరువులను 50 శాతానికి పైగా నీటితో నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా భూగర్భజలాలు పెరిగేందుకు చెరువులను నీటితో నింపాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల మెయింటెనెన్స్కు సంబంధించి చేపట్టాల్సిన పనులకు వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. కండలేరు, సర్వేపల్లి రిజర్వాయర్ల వద్ద అత్యవసరంగా పనులు చేపట్టేందుకు కలెక్టర్ నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆర్ఆర్ఆర్ స్కీం (రిపేర్స్, రెనోవేషన్, రెస్టొరేషన్) కింద ఎంపిక చేసిన పనులపై వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. పంటకాలువలు, చెరువుల్లో గుర్రపుడెక్క, పూడికతీత పనులు, రిజర్వాయర్ల వద్ద షట్టర్ల మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. ఉపాధిహామీ పథకం కింద చెరువులు, కాలువల బలోపేతానికి పనులు చేపట్టాలని డ్వామా పీడీకి సూచించారు. రైతులందరికీ ఉద్యానవన పంటలు, పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఉద్యానవనశాఖ అధికారికి సూచించారు. వ్యవసాయశాఖ తరపున రైతులకు సబ్సిడీ కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో కూడా పండ్లతోటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, సోమశిల ప్రాజెక్టు ఎస్ఈలు దేశ్నాయక్, వెంకటరమణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డ్వామా పీడీ గంగాభవాని, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఫిషరీస్ జెడి శాంతి, ఇరిగేషన్శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు:( అక్టోబర్ 03,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరంలోని శ్రీ కోట మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, శాస్త్రోక్తంగా పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయదశమినాడు అందరూ శమీపూజ చేశారు.అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, విజయదశమి సందర్భంగా శుభాలు కలగాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. భక్తులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు పాల్గొన్న దేశాయ్ గురు రాజారావు



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** మండలకేంద్రమైన నందవరంలో దసరా ఉత్సవాలలో భాగంగా తరతరాలుగా దేశాయ్ కుటుంబంలో వంశపారంపర్యంగా వస్తున్న ఆచారం, ఇందులో భాగంగా శ్రీ వెంకటశ్వర్ స్వామి వేకువ జాము నుండి ఆకు పూజ పంచభూతాభిషేకం పూజా కార్యక్రమాలు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవమూర్తితో ఆయుధాలతో ఘనంగా వీధులలో ఊరేగింపు చేస్తూ చివరిగా వంకగడ్డ ఆంజినేయస్వాముల వారి ఆలయంలో పూజ నిర్వహించి చివరిగా షమీ వృక్షానికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేశాయ్ కుటుంబం, నాయకులు, గ్రామ పెద్దలు, దేశాయ్ యూత్ సభ్యులు, దేశాయ్ కుటుంభ అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యురాలు జానలపాటి స్వరాజ్యం కన్నుమూత



**జి.కొండూరు:( అక్టోబర్ 03,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ నేత జానలపాటి వేణుగోపాల్ రెడ్డి సతీమణి,రెడ్డిగూడెం-1 ఎంపీటీసీ సభ్యురాలు జానలపాటి స్వరాజ్యం శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈ తరుణంలోనే..... విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత శుక్రవారం ఉదయం రెడ్డిగూడెం గ్రామానికి విచ్చేసి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వేణుగోపాల్ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో శమీ దర్శనం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు విజయదశమి సందర్భంగా ఉదయం ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర ఆచార్యులు. లోకేష్ ఆచారి అభిషేకం అనంతరం అమ్మవారిని పట్టు వస్త్రాలతో విజయలక్ష్మి గా అలంకరించారు అమ్మవారు విజయలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు సాయంత్రం మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో శమీ దర్శనం నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కౌమార పూజ నిర్వహించారు రాత్రి చిన్నారుల నవదుర్గ ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారి గ్రామోత్సవం ప్రధాన వీధుల గుండా నాలుగు రోడ్ల కూడలీ వరకు నిర్వహించారు గ్రామోత్సవంలో మైదుకూరు నరేష్ కోలాట బృందం వారి కోలాటం తిలకించి ప్రజలు మంత్రముగ్ధులయ్యారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ.



**రుద్రవరం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు అలాగే రుద్రవరం మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పై ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి సుమతి మాట్లాడుతూ రైతులకు అండగా కూటమి ప్రభుత్వం కీలకమైన వ్యవసాయ ఉపకరణాలు మరియు సామాగ్రిపై జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించారని తెలిపారు. వ్యవసాయ పరికరాలైనటువంటి ట్రాక్టర్లు డీజిల్ ఇంజన్లు టైర్లు కీలక విడిభాగాలు పైన గతంలో ఉన్నటువంటి 18% నుండి 5%పన్ను తగ్గించడం జరిగింది అదేవిధంగా స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, చేతి పంపులు వంటి పలు రకాల పరికరాలపై గతంలో ఉన్నటువంటి 12% టాక్స్ నుంచి 5% తగ్గించడం జరిగిందని తెలిపారు. బయోపిస్టిసైడ్స్ సూక్ష్మ పోషకాలు ఇతర రసాయనాల పైన కూడా భారీగా జీఎస్టీ తగ్గించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యంసార్ హార్టికల్చర్ ఆఫీసర్ దస్తగిరి పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు లింగం.రంగనాయకులు, అల్లాడి శేఖర్, లక్ష్మిరెడ్డి విస్తరణ అధికారులు రాజు, పహిమాతబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నరసాపురం గ్రామంలో అడవులు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం



**రుద్రవరం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** అడవులు వన్యప్రాణుల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు రుద్రవరం అటవీ రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు మండలంలోని నరసాపురం గ్రామం లో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా వన్యప్రాణులను వేటాడిన ఎడల వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారము కఠినమైన శిక్ష విధించబడును. వన్య ప్రాణుల నివాసాలను సంరక్షించి జీవవైవిధ్యమును పరిరక్షించాలని, వన్యప్రాణులు గ్రామాలలోనికి వస్తే వాటికి హాని చేయవద్దని వెంటనే ఈ విషయమును అటవీ అధికారులకు తెలియజేయాలని, పంట పొలాల చుట్టూ కరెంటు తీగలు గాని, ఉచ్చులు గాని పెట్టవద్దని, వాటికి ఆవాసాలైనటువంటి అడవులను నరకవద్దని, గ్రామానికి సమీపంలో ఉన్న మీరు చెట్లను నరకవద్దని , అడివిలో ఎక్కడైనా మంటలు మండితే వాటిని ఆర్పి వేయడానికి అటవీ అధికారులైన మాకు సహకరించాలని తెలియజేయడమైనది. నరసాపురం సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ శ్రీనివాసుల రెడ్డి , ఫారెస్ట్ సెక్షన్ అధికారి మత్తర్ భాష, సెక్షన్ ఆఫీసర్లు రాణమ్మ, రామకృష్ణ, బీట్ ఆఫీసర్లు జేమ్స్ పాల్ , హుస్సేన్ భాష , విద్యార్థిని విద్యార్థులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం నరసాపురం చెక్ పోస్టు ను సిబ్బందితో తనిఖీ చేశారు.

# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం



**అక్టోబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ధి వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్ధిదారులు, ఆర్థిక ప్రయోజనం రేపే ఆటో డ్రైవర్ల అకౌంట్లలో నగదు జమ రేపు ఉదయం 9 గంటలకు రిలయన్స్ రోడ్డు కూడలి నుంచి ముత్తుకూరు ఎంపీడీఓ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరూ పాల్గొనాలని పిలుపు ముత్తుకూరులో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్లు అందించబోతున్నారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు ఇవ్వబోతున్నాం. లబ్ధిదారుల సంఖ్య పెరగడంతో పాటు లబ్ధి జరిగే మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం పెంచింది. రాష్ట్ర వ్యాప్తంగా 3.11 కోట్ల మంది ఆటో డ్రైవర్లకు రూ.460 కోట్ల మేర ప్రయోజనం చేకూరబోతోంది. ఆటో డ్రైవర్ సోదరులందరికీ నా అభినందనలు.

# ఓటు చోరీకి చెక్ రాజ్యాంగ రక్షణే మా ధ్యేయం- కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** ఓటు దొంగ - గద్దె దిగు అనే నినాదాలతో ఇంటింటికీ కాంగ్రెస్ వెళ్లి ఓటు చోరీల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలపడాలంటే ఒక్కో ఓటు విలువను కాపాడాలి. ఎన్నికల్లో జరుగుతున్న ఓటు చోరీలు దేశ భవిష్యత్తుకు ముప్పు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓటు చోరీని అరికడదాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే శక్తివంతమైన నినాదాలతో ఉత్సాహం నెలకొంది. ప్రజలే కాంగ్రెస్ బలం, ప్రజలే మా ఆశ్రయం అని ఇర్ఫాన్ బాషా స్పష్టం చేస్తూ, కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగుల ఎల్లయ్య, నాయకులు మౌలాలి, ఖలందెర్, గౌస్, చెన్నూరు అబ్బాస్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రవరంలో ఘనంగా విజయదశమి వేడుకలు.



**రుద్రవరం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో విజయదశమి (దసరా) పర్వదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా, దేవస్థానంలో ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ, విజయదశమి పండుగలో అత్యంత ముఖ్యమైన ఘట్టమైన శమీ దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి రథాన్ని విశేషంగా అలంకరించారు. అమ్మవారిని రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లి శమీ వృక్షం (జమ్మి చెట్టు) వద్దకు తీసుకెళ్లారు. భక్తులందరూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శమీ ఆకులను దర్శనం చేసుకున్నారు. శమీ దర్శనం వెనుక భారతీయ సంస్కృతిలో గొప్ప చరిత్ర ఉంది. పాండవులు అజ్ఞాతవాసం వెళ్లే ముందు తమ ఆయుధాలను శమీ వృక్షంపై దాచి, విజయదశమి రోజునే వాటిని తిరిగి తీసుకుని విజయాన్ని సాధించారని పురాణాల కథనం. అందువల్లే విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించి, దాని ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీస్సులు తీసుకోవడం అనాదిగా ఆచారంగా వస్తోంది. ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఈ వేడుకలో నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యంతో పాటు కమిటీ సభ్యులు మరియు యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి గుండా వీరశేఖర్, లింగం వెంకటరంగ సత్యనారాయణ బాబు, లింగం శోభన్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఇల్లు లేని అర్హత కలిగిన లబ్దిదారులు ఇంటికొరకుదరఖాస్తు చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పురపాలక కార్యాలయం నందు మున్సిపల్ కమీషనర్ హౌసింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ పీఎం ఏవై 2.0 అంగీకార్ - 2025 కింద బద్వేల్ పురపాలక సంఘం నందు అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు నమోదు చేసుకోవాలన్నారు. పి ఎం ఏ వై 2.0 అంగీకార్ - 2025 కింద ఇంటి కొరకు అర్జీలు నమోదు చేసుకొనుటకు సిద్ధవటం రోడ్ లోని హౌసింగ్ కార్యాలయం నందు సంప్రదించి నమోదు చేసుకోవచ్చున్నారు. గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమం నందు లేఔట్ లలో ఇంటి స్థలం వచ్చి ఇల్లు మంజూరు కానీ వారు మరియు స్వంత హౌస్ సైట్ అనగా రిజిస్ట్రేషన్ సైట్, డికెట్ పట్టా (అనుబంధ ఫారం వాళ్ళ పేరుపైన కూడా డూప్లికేట్ నివారించుటలో భాగముగా ఉండాలి.) స్థలం కలిగి ఉండి ఇల్లు కట్టుకోదలచిన వారు అర్హులు - యూనిట్ కాస్ట్ 2.50 లక్షలు - బిసి మరియు ఎస్సీ లకు అదనంగా 50,000 - ఎస్ టి లకు 75000 అందించ బడునున్నారు పీఎంఏవై 1.0 కింద ఇల్లు మంజూరైన వారు తొందరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవలన్నారు గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో లబ్దిదారులై వుండకూడదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ డిఈఈ లక్ష్మి స్వామి రెడ్డి మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నా ధన్యవాదాలు



**జి.కొండూరు:( అక్టోబర్ 03,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, విజయవాడ ఎంపీ చిన్నికి,మైలవరం నియోజవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు...అక్కల రామ్మోహన్ రావు(గాంధీ ), శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగానే అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) మాట్లాడుతూ,విజయవాడ దసరా నవరాత్రులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా... ప్రశాంతంగా జరగడం అభినందనీయమన్నారు. అలాగే తాళాయిపాలెం శివక్షేత్రం స్వామికి, జనసైనికులు, విరమహిళలు, టీడీపీ, బీజేపీ, నాయకులకు, మీడియా మిత్రులకు, స్నేహితులకు, బంధువులకు ప్రతి ఒక్కరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు, పేరు.... పేరు నా అభినందనలని,తెలిపారు.

## పెట్రోల్ బంక్ ను పరిశీలించిన జేసి



**తాళ్లపూడి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఇప్పటివరకు కన్స్యూమర్ లైసెన్స్ కు మాత్రమే ఈ బంకు అనుమతి ఉన్నది. దానిని రిటైల్ లైసెన్స్ గా మార్చడం కోసం అనుమతులు కోరడంతో ఆ ప్రాంతాన్ని శుక్రవారం జేసీ పరిశీలించారు. అయితే సుమారు రెండు సంవత్సరాల నుండి ఈ బంకు ఉపయోగంలో లేదు సొసైటీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యత లు చేపట్టిన గొరిజాల .వెంకటప్రసాద్ మరియు కార్యవర్గ చొరవతో రైతులకు ప్రజలకు మరలా బంకు సేవలు అందుబాటులోకి రానుంది.ఈ తనిఖీలలో జేసి వెంట తహసిల్దార్ ఎన్.లక్ష్మి లావణ్య, విఆర్వో కె. నాగేశ్వరరావు, సొ సైటీ సీఈఓ పి.శ్రీనివాస్,మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ ఉత్పత్తులపై జిఎస్టి తగ్గించడం హర్షించదగ్గ విషయం

టీడీపీ మండల నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి




**రామాపురం అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో వ్యవసాయ ఉత్పత్తులపై జిఎస్టి తగ్గించడం హర్షించదగ్గ విషయమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు ఈరోజు మండల కేంద్రమైన రామాపురంలో జిఎస్టి తగ్గింపు పై గొప్ప ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయదారులకు గతంలో జిఎస్టి ఉండడం వల్ల వ్యవసాయ ఉత్పక్తులు కొనేందుకు ఆలోచించేవారని ప్రస్తుతం జీఎస్టీ తగ్గించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు రైతులు కొనడానికి సుముఖంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సింధు నాగమణి మధుకర్ ఏఈఓ కవిత వెంకటరామిరెడ్డి శ్రీదేవి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి మండల నాయకుడు గంప సుబ్బరాయుడు టిడిపి నాయకులు అయోధ్య పురం పట్టాభిరెడ్డి సూరం శివారెడ్డి సుబ్బరాయుడు ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు.

# కడప జిల్లాలో రైతును ఆదుకునే నాధుడే లేడు




**కడప వైఎస్ఆర్ జిల్లా అక్టోబర్ 03 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కడప వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు మండలం జంగంపల్లి అని రైతు సేవా సమితి గ్రామ బాటలో రైతుల ఆవేదన చెందారు. రైతు సేవాసమితి అక్టోబర్ ఒకటవ తేదీ నుండి జిల్లాలో చేపట్టిన గ్రామ బాట ఈరోజు మైదుకూరు మండలం కొత్త జంగంపల్లి ,ఉచ్చలవరం ,కోనాయిపల్లి గ్రామాలలో రైతులను ప్రజలను రైతు నాయకులు కలవడం జరిగింది. కార్యక్రమంలో రైతులను కలిసిన తర్వాత రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మాట్లాడుతూ జిల్లాలో 1.67 వేల సాగునీటి ఆయకట్టు కలిగిన తెలుగుగంగ ప్రాజెక్టు 2, బ్రహ్మం సాగర్ లకు 2004వ సంవత్సరం నుండి ప్రాజెక్టు నిండా నీరు ఉంటున్న ఆయకట్టు రైతు పొలాలకు నీరు తీసుకెళ్లే పంట, పిల్ల కాలువలు అసంపూర్తిగా ఉండడంతో రైతుకు నీరు అందరం లేదని, అలాగే జిల్లాలో ఉల్లి రైతు పరిస్థితి మరీ దారుణంగా ఉందని రాష్ట్రంలో ప్రభుత్వం ఉల్లి పంట కొనుగోలు కర్నూలు మరి ఇతర జిల్లాలలో కొనుగోలు చేస్తూ కడప జిల్లాలో సెప్టెంబర్ 4వ తేదీ నుంచి మైదుకూరు, కమలాపురం కేంద్రాలుగా రైతులు వద్దే శ్రీనివాసులుకొనుగోలు చేస్తామని కడప జిల్లా కలెక్టర్ నార్కపేట అధికారులు ప్రకటన చేసి ఇప్పటివరకు ఏటువంటి చర్యలు చేపట్టకుండా దారుణమని రమణ అన్నారు. మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి హెక్టార్కు యాభై వేల రూపాయలు సహాయం అందజేస్తామని ప్రకటించి చేతులు దులుపుకోవడం మరి దారుణమని రైతుకు హెక్టారుకు రెండు లక్షల రూపాయలు పంట పెట్టుబడి ఖర్చు అవుతా ఉంటే ప్రభుత్వం 50 వేల రూపాయలు సహాయం చేస్తే మిగతా ?1,50,000 రైతుల పెట్టుబడి ఖర్చుఆదుకునే నాధుడు ఎవరు అని రమణ అన్నారు. ఈరోజు జరిగిన గ్రామ బాటలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, రైతులు వద్దే శ్రీనివాసులు, పోలయ్య చంద్రనాయక్ సుబ్బరాయుడు, రామచంద్రారెడ్డి, కోటయ్యగారి గురు మురళి, గుర్రప్ప, రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విప్లవాబివందనాలతోమీమిత్రుడు ఏవి.రమణ రైతు.

# ఉపాధి హామీ పనుల ప్రణాళిక కొరకు గ్రామసభ







## - 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తింపు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు కొరకు గ్రామసభ నిర్వహించారు. శుక్రవారం నాడు పొందూరు మండల కేంద్రంలో పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు , స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జాబుకార్డులు కలిగి పని కోరిన కుటుంబాలకు 100 రోజుల పనులు కల్పించుటకు అవసరైన పనులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రణాళికలు రూపొందించారు. చిన్న , సన్నకారు రైతుల భూములలో పండ్ల తోటల పెంపకం , పశుగ్రాసం పెంపకం , గోకులం షెడ్ నిర్మాణం మొదలగు పనులు ఎంపికపై అవగాహన కొరకు గ్రామసభ ఏర్పాటు చేశారు. పొందూరు తో పాటు అచ్చి పోలవలస , దల్లిపేట, కొంచాడ , లోలుగు , తోలాపి, తుంగ పేట , గ్రామ పంచాయతీల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలు అక్టోబర్ 3 తో ప్రారంభమై 8 వ తేదీ వరకు జరగనున్నాయి. పొందూరు లో నిర్వహించిన గ్రామ సభలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, దండా రవికుమార్ , దండా మురళీ ,ఎన్. ఆర్.జి.ఈ.ఎస్ ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ఏ.పి.ఏం బి రమణ మూర్తి ,అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అనంతగిరి గ్రామ అభివృద్ధికి ప్రణాళిక

అనంతగిరి సచివాలయంలో గ్రామసభ నిర్వహణ.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 3. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్ ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రసచివాలయంలో అనంతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ సోమేలరూతు. పంచాయతీ కార్యదర్శి దేవ అధ్యక్షతనశుక్రవారం నాడు ఆది కర్మ యోగి అభియాన్ సభా కార్యక్రమం నిర్వహణ జరిగింది.కర్మయోగిఅభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన గ్రామాలను ఎంపిక చేసి ఎంపికైన గ్రామాలకు కొంత కేంద్రనిధులు కేటాయిస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా అభివృద్ధి పరచాలనే ప్రణాళికతో గ్రామసభలు నిర్వహించాలని సభల ద్వారా సమస్యలు తెలుసుకొని నివేదిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలున్న నేపథ్యంలో అనంతగిరి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని పంచాయతీ కార్యదర్శి దేవా సభ్యులకు తెలిపారు. అనంతరం అనంతగిరి గ్రామానికి ఎటువంటి మౌలిక సదుపాయాలు కావాలో తెలపమని సభ్యులను కార్యదర్శి కోరగా సభ్యులుఅనేక సమస్యలతో అనంతగిరి గ్రామం వెనుకబడి ఉందని మంచినీటి. ఇల్లు. రహదారులు డ్రైనేజీలు. రచ్చబండలు. విద్యుత్. కాఫీ తోటలు. వ్యవసాయ. పసుపు. పండ్లతోటలు తదితర కార్యక్రమాలు అభివృద్ధి పరచవలసి ఉన్నదని సభ్యులు తీర్మానం చేస్తూ ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూతుమాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలంటే ముందుగా గ్రామ ప్రజలు ఒకే తాటిపై ఉండి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకున్న నాడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి గ్రామపంచాయతీ పెసా కమిటీ అధ్యక్షుడు దండు సేన దనేశ్వరరావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి సమరెడ్డి గురువులు. తెలుగుదేశం పార్టీ



నాయకులు మోస్య రంజిత్. శంకర్రావు. అనంతగిరి పంచాయతీ ఉపసర్పంచ్ అర్జున్. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యలు పరిష్కారానికే రీసర్వే....

తహసీల్దార్ షేక్.ఫజిహ

**సీతారామపురం (అక్టోబర్ 3) ప్రజా జ్యోతి** గ్రామాల్లో భూసమస్యలు పరిష్కారానికే రీసర్వే నిర్వహిస్తున్నామని సీతారామపురం తహసీల్దార్ షేక్.ఫజిహ తెలిపారు.శుక్రవారం మండలంలోని దేవమ్మచెరువు గ్రామంలో రీ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ ఫజిహ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని పేర్కొన్నారు.రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ స్లాంపులు అధికారులకు చూపించాలన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు.రైతులకు భూసమస్యలు ఉంటే వాటిని సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లకిడి. బ్రహ్మయ్య ,ఆర్ఐ సుభాని, విఆర్ఓలు బాలు, కేశవరావు , వెంకట్,ప్రజలు పాల్గొన్నారు.




## నేడు ఆటో డ్రైవర్ల ఖాతాలో నగదు జమ

.ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా జిల్లాలోని ఆటో డ్రైవర్లకు రూ.17 కోట్ల 87 లక్షల ఆర్థిక సహాయం

- జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్



**రాజమహేంద్రవరం/తాళ్లపూడి ,అక్టోబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్లు సేవ లో" పథకం కింద తూర్పు గోదావరి జిల్లా లో మొత్తం 11, 915 మంది ఆటో డ్రైవర్లు లబ్ధి పొందనున్నారని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ. 15,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తంరూ.17,87,25,000 మేర ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి ప్రారంభించి ఆటో డ్రైవర్లు ఖాతా లో నగదు జమ చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం నిడదవోలు మున్సిపల్ కార్యాలయం లో శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా రాష్ట్రపర్యాటక,సాంస్కృ తిక, సినిమాటో గ్రఫీ శా ఖ మంత్రి కందుల. దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు

## చెట్టుకూలి గిరిజనుడుపెంకుటీలు ధ్వంసం.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 3. ప్రజా ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో పంచాయతీ పరిధి గ్రామంలో ఒక గిరిజనుడి పెంకుటిల్లు పై చెట్టుకూలి పడడంతో ఇల్లు మొత్తం ధ్వంసం అయిందని తెలుగుదేశం పార్టీ లంగుపర్తి పంచాయతీ గ్రామ కమిటీ గ్రామ అధ్యక్షుడు సాంబ శు క్రవారం నాడుతెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఈదురు గాలులు వల్ల ఈ సంఘటన జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

## బిజెపి నాయకుల సమక్షంలో మల్లిపూడి.రాజేష్ జన్మదిన వేడుక



**తాళ్లపూడి, అక్టోబర్3, ప్రజాజ్యోతి న్యూస్** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో మల్లిపూడి. రాజేష్ జన్మదిన వేడుకను నిర్వహించారు. ఎమ్మెల్సీ సోము. వీర్రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి.నాగేంద్ర, తపన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గారపాటి. చౌదరి సమక్షంలో కేకు ను కట్ చేసి రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువతో సత్కరించారు .ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త అయిన తనను గుర్తించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆమదాలవలసలో ఆటో డ్రైవర్ల సేవా పథకంపై అవగాహన

- జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద ఆటోల ర్యాలీ , ఆటో డ్రైవర్ల సమావేశం
- మండల ఆటో డ్రైవర్లు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలి
- పిలుపునిచ్చిన ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఉచిత బస్సు ప్రయాణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ పథకానికి శ్రీకారం చుట్టిందని మండల ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. నేడు శనివారం నాడు ఉదయం 10 గంటలకు ఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో ఆమదాలవలస జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద ఆటోల ర్యాలీ , ఆటో డ్రైవర్ల తో సమావేశం నిర్వహించనున్నారని పత్రికా ప్రకటనలో తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు లైవ్ ప్రసంగం ఏర్పాటు చేయనున్నారన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద పొందూరు మండలానికి సంబంధించి 610 మందికి గాను 594 మంది అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఆటో డ్రైవర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్
- పలు వినతుల స్వీకరణ






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని వినతులను స్వీకరించారు. పంచాయతీలో స్మశాన వాటిక భూములు పరిరక్షణ కోసం చుట్టూ రక్షణ గోడ కొరకు ,షెడ్లు నిర్మాణం కొరకు , జెడ్పీహెచ్ హైస్కూల్ తరగత్ గదిలో ఫ్లోరింగ్ నాశనం అయిందని దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వినతులు అందజేశారు. ప్రజల సమస్యలు, విన్నపాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.ప్రజలతో నేరుగా సంభాషిస్తూ వారి సమస్యలను విని, ప్రజా సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ముఖ్యంగా స్థానిక అభివృద్ధి, రహదారులు, కాలువలు, విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా పరిశీలించారు.ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తరచుగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తానని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గీతా విద్యాసాగర్ , మండల అధ్యక్షుడు నూకరాజు , కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనేల అప్పారావు పాల్గొన్నారు.

## రాచవారి పల్లి గ్రామంలో వైభవంగా నవరాత్రి వేడుకలు



**దుత్తలూరు అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** దుత్తలూరు మండలం రాచవారి పల్లి గ్రామంలో 12వ రోజుసందర్భంగా కోదండ రామస్వామి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నైవేద్యలు నిర్వహించారు ఉభయకర్తల ఆధ్వర్యంలో మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం నాలుగు గంటలకు రంగులతో వసంతాలు జరుపుకొని ఉట్టి కొట్టి తదనంతరం ఊరికి సమీప చెరువులో స్వామివారిని రంగురంగుల పువ్వుల అలంకారాలతో ఊరేగింపుకు సిద్ధం చేశారు చుట్టూ పక్కల గ్రామ ప్రజలు చెరువు వద్దకు చేరుకొన్నారు చెరువు మొత్తం జనసంద్రంలో నిండిపోయింది కళకళలాడుతూ విద్యుత్ దీపాలంకరణలో అనేక సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారి ఊరేగింపు ప్రారంభమై గ్రామంలో వీధి వీధిన ఊరేగింపు స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ వేడుకలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సీఈసీ మెంబర్ గా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నియామకం




**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్03):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె చెన్నకేశవ రెడ్డి ని నియమించారు.ఈ సందర్భంగా నాగలదిన్నె వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు రాజేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ తరఫున సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మా పెద్దాయన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కి ఒకే శాలువాతో సత్కరించారు. అలాగే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పి వి రాజేష్ శెట్టి,,కె నాగప్ప, షేక్ అహ్మద్ పి ఈరన్న శెట్టి, తెలుగు రంగ రెడ్డి,బుగిడ్డి ఈరన్న,కె రాముడు,కాకిఅదేన్న, నరసింహలు,రుద్ర,ఉషేని గౌడ్, కొటేకల్ చందు తదితరులు పాల్గొన్నారు.

## నాడు రాజధానికి ఇంత భూమి అవసరమా అన్నారు

**– ఇప్పుడు మాట్లాడరేం అయ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు?**

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** నాడు రాజధాని గ్రామం బేతపుడి వెళ్ళి రైతులు పెట్టిన పెరుగన్నం తిని, ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కుంటే వారి తరుపున పోరాడతాను అన్నారు, నేడు మీరు అదే ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం హొదాలో ఉండగా భూ సమీకరణ కింద భూములు ఇవ్వని రైతులపై భూసేకరణ ప్రయోగిస్తున్నారు ఇప్పుడు మాట్లాడరే పవన్ కళ్యాణ్ గారు?నాడు 33వేల ఎకరాలు అవసరమా, వీటిలో పెద్ద పెద్ద బిల్డింగులు ఎప్పటికి కట్టేను, మనకి అంత ఆర్థిక స్థోమత లేదు అన్నారు, ఇప్పుడు మీరు డిప్యూటీ సీఎంగా ఉండగా ఇదే అమరావతిలో ఆ 33వేల ఎకరాలే కాకుండా మరో 44 వేల ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అంత భూమి ఎందుకో ప్రజలకు మీరు సమాధానం చెప్పాల్సిన భాద్యత మీ మీద లేదా అయ్య పవన్ కళ్యాణ్ గారు అని అన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు...!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** ఘనంగా కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారు ఆలయంలో జొన్నవాడ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమలాకర్ రెడ్డి గోత్రనామములతో వినాయకుడికి మల్లికార్జున స్వామి కి, సుబ్రహ్మణ్య స్వామి, కామాక్షితాయి అమ్మవార్ల దగ్గర పూజలు నిర్వహించారు. అనంతరం కోడూరు కమలహా రెడ్డి ఇంటి వద్ద ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు ఇంటి వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జొన్నవాడ గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు చిన్న పెద్ద తేడా తెలియని నిగర్వి అని తెలిపారు. అనుకుంటే ఏదైనా చేసే మంచి మనిషిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ బోర్డు సభ్యులు ముంగర సుధాకర్, గద్దె నరసింహారావు, కొత్తపట్నం వెంకటరత్నం, మద్దిశెట్టి సీనయ్య, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, రాగాల ప్రసాదు, భద్రయ్య, కందికట్టు చిన్నబ్బాయి, సింగరి ప్రసాదు, కొత్తపట్నం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన అవగాహన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమం.



**గోపవరం అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్) శుక్రవారం నాడు** వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 12 నుండి 5% కు తగ్గింపు రైతులకు లాభదాయకం. వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపులు రైతుకు చేయూత దేశ ప్రగతికి బాట.ర్యాలీ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య డిప్యూటీ ఎంపిడిఓ హసీనా శుక్రవారం నాడు గోపవరం లోని స్థానిక రైతు సేవా కేంద్రం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు.వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జిఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టర్లు.ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు.డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు.వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 12% జిఎస్టి నుంచి ప్రస్తుతం 5% జిఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిసాధించడానికితగ్గినజీఎస్టీఎంతగానోఉపయోగంగా ఉంటుందని బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య తెలియజేశారు .అదే విధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి విజయరావు మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ హసీనా వ్యవసాయ అధికారి విజయ్ రావు ఎల్ టి విజయ్ భాస్కర్ రెడ్డి, సుబ్బయ్య మరియు ఐసిఆర్పి లు బుజ్జి.సుధ .సునన౦దన మరియు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించే ఆపద్బాంధవుడు..



**ఉదయగిరి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్)** పుట్టింది ఎంతో గొప్ప వంశం. పెరిగింది అదో మరో లోకం. అడుగడుగునా కష్టాలే అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాడు, కృషితో నాస్తి దుర్భిక్షం అని నిరూపించాడు, మానవత్వం పరిమళించే మంచి మనిషిగా ఎదిగాడు, ఆపద ఆపద్బాంధవుడు గా నిలిచాడు. ఆయనే నిత్య కరువు సీమలో మొలచిన మానవత్వం పరిమళించే మల్లె మొగ్గ కల్లూరి శ్రావణ్ రెడ్డి. పసితనంలో అవస్థలు బాల కార్మికుడిగా తాను పడ్డ కష్టాలు, చేసిన శ్రమ చదువు సందెలకు దూరమైన దయనీయ పరిస్థితులు మరొకరికి రాకూడదని మనసులోనే తలుచుకున్నాడు. ఎవరి సహాయం లేకున్నా కష్టాన్ని నమ్ముకుని అంచెలంచెలుగా ఎదిగి రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో కు అంకితమయ్యాడు. ప్రపంచాన్ని జయించడానికి చదువు ఒక ఆయుధం. అది చిన్నప్పుడు తాను కోల్పోయిన బాధ గాధ లాగా మారినప్పుడు మనస్థాపం చెందాడు. భవిష్యత్తులో పేదల పిల్లలు ఎవరు చదువుకు దూరం కాకూడదని తన పరిధిలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిగిస్తూ చదువులు ప్రోత్సహిస్తున్నాడు. పలక బలపం నుంచి బడి సంచి వరకు, దుస్తులనుంచి పాఠశాల యూనిఫామ్ వరకు, వాటర్ బాటిల్ నుంచి భోజనం పాకెట్ల వరకు అన్ని తానై తన పిల్లలకు సమకూర్చినట్లు పేదల పిల్లలకు సమకూర్చాడు. వారి ఇళ్లల్లో నిత్యస్మరణ దేవుడుగా వెలిశాడు. సుదూర ప్రాంతాలనుంచి వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రులకు వచ్చిన వారికి గుక్కెడు మంచినీళ్లు కూడా దొరకని పరిస్థితి నెలకొన్నప్పుడు బాటిల్ల నీటిని కొని తాగే పరిస్థితి లేని పేదల కోసం మంచినీళ్లతో పాటు మజ్జిగ కూడా అందించి వేసవి తాపానికి తట్టుకోవడానికి సహకరించాడు తాను ఏది చేసినా పైసా ఆశించకుండా ఉచితంగానే అన్నీ చేశాడు. ఆపద్బాంధవుడు ట్రస్ట్ ప్రారంభించి తద్వారా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించి బాధితుల పక్షాన నిలిచాడు. అంతేకాదు వైద్యశాలలకు చికిత్స కోసం వచ్చిన వారికి ఒక పూట భోజనం అందించి అన్నదాత సుఖీభవ అనిపించుకుంటున్నాడు. కరోనా సమయంలో కరోనా బాధితులను పీడితులను ఆదుకోవటానికి ఆయన స్వయంగా రంగంలోకి దిగాడు. కరోనా మహమ్మారిని తో పోరాడుతున్న వారికి అండగా నిలిచాడు. మందులు కావచ్చు ఆర్థిక సహకారం కావచ్చు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించి వారిలో జీవించే ఆశను రేకెత్తించాడు, కొత్త జీవితాన్ని ప్రసాదించాడు. ప్రపంచ ప్రయోగశాలలో దొరకని అతి అరుదైన ప్రాణం నిలిపే ది ఏదైనా ఉందంటే అది రక్తం మాత్రమే. ప్రపంచ ప్రయోగశాలలో దొరకని రక్తాన్ని తన ఒంటి నుంచి దానం చేసి ప్రాణం కోల్పోయే వారిని ప్రాణ బిక్ష పెట్టాడు. అంతేకాదు తనతో పాటు తన మిత్రులను సన్నిహితులను బంధుమిత్రులను కలుపుకొని రక్తదానం వైపు వారిని ఆకర్షించి రక్తదానం చేసేలా ప్రోత్సహించి మానవత్వం పరిమళించే మంచి మనిషిగా నిలిచాడు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు అది ఆకలికొన్న వారికి మాత్రమే అన్నం యొక్క రుచి తెలుస్తుంది. అన్నం యొక్క అవసరం తెలుస్తుంది. అలాంటి అన్నాన్ని గౌరవప్రదంగా వడ్డించి తృప్తిగా భోంచేసే సౌకర్యాలు కలిగించి దసరా పండగ రోజు దుర్గాదేవి ఆశీస్సులు అందుకున్నాడు. పుట్టింది కరువు ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం లోని పుల్లాయి పల్లెలో అయినా పెరిగింది మాత్రం నగర వాతావరణం లోని సాంస్కృతి, సాంప్రదాయాల మధ్య. హైదరాబాదు విజయవాడ లాంటి నగరాల్లో వైద్య, ఆరోగ్య సేవలు మానవీయ సహకారం అందించి ఎంతోమందికి ప్రాణదానం కల్పించినటువంటి గొప్ప మానవతావాది శ్రావణ్ రెడ్డి. ఎంతోమంది అధికారులు అనధికారులు ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు శ్రావణ్ రెడ్డి సేవలను కొనియాడారు. ప్రశంసించారు. అభినందించారు. సహకరించారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పుతూ కృతజ్ఞతలు తెలియజేస్తాడు. కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కావచ్చు హైదరాబాదు కలెక్టర్ కార్యాలయంలో కావచ్చు ప్రతి సోమవారం జరిగే ప్రజా సదస్సులో ఆయన ప్రత్యక్షమవుతాడు, ఖాళీగా కాదు బాధితులకు అర్జీలు రాయించటం కోసం. ఇద్దరు వ్యక్తులు వెంటబెట్టుకొని అర్జీలు రాయిస్తాడు. మంచినీళ్లు అందిస్తాడు. మజ్జిగ పాకెట్లు అందిస్తాడు. మధ్యాహ్నానికి భోజనాన్ని ఏర్పాటు చేస్తాడు. ఈ క్రమం కొనసాగుతూనే ఉంది ఆయన సేవా తత్పరత ఆయన సేవ పరిజ్ఞానం ముందుకు సాగుతూనే ఉంది. భవిష్యత్తు తరాలకు శ్రావణ్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడు. భావి భారత పౌరునిగా తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్న శ్రావణ్ రెడ్డి సర్వదా, సర్వత్రా అభినందనలు అనుకుంటున్నాడు. అన్నార్తుల పక్షాన నేనున్నానంటూ అన్ని తానై చూసుకుంటూ వారి సేవలో తరిస్తున్న శ్రావణ్ రెడ్డి కి ఆ భగవంతుడు ఆయు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆర్థిక పరిపుష్టి కలిగి మరింత మందికి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుకుందాం.

## కనబడుటలేదు



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 03** వెల్దుర్తి మండలం రత్నాపల్లి గ్రామ నివాసి మాదిగ ఎల్లయ్య సన్ /ఆఫ్ మాదిగ మొబ్బు రంగన్న కుమారుడు కనబడుటలేదు ఈ మనిషి ఆచూకీ తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్స్ కు ఫోన్ చేసి తెలుపగలరు మా మనవి 9640434851 9963017114, 9603280600 మా మీద దయవుంచి తెలియపరచండి

## ఆటో డ్రైవర్లకు పదిహేను వేలు...



**కావలి, అక్టోబర్03 ( ప్రజా జ్యోతి న్యూస్)** ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో భాగంగా రేపు (శనివారం) ఉదయం 9 గంటలకు కావలి ఎమ్మెల్యే కార్యాలయం నుండి మద్దూరుపాడు సమీపంలోని ఎస్ఎంకే కన్వెన్షన్ వరకు ఆటో లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు లబ్ది చేకూర్చాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.15 వేలు అందజేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహిస్తున్నామని, అనంతరం ఎస్ఎంకే కల్యాణ మండపంలో కారు,ఆటో డ్రైవర్ లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.లబ్ది చేకూరని వారు తమ పేర్లను అక్కడ ఏర్పాటు చేసే డెస్క్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కావలి నియోజకవర్గంకు సంబందించి రూ.2.83 కోట్ల లను డ్రైవర్ లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని అన్నారు.కావలి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఎమ్మెల్యే కోరారు.

## ముడమాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం....!



**సీతారామపురం అక్టోబర్ 3(ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన సీతారామపురం పరిధిలోని అంకాళమ్మ తల్లి దేవస్థానం వద్ద దసరా ముగింపు రోజైన గురువారం నాడు ఉదయగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రమేష్ రెడ్డి సతి సమేతంగా అంకాళమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందారు. వేద పండితులు గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ముడమాల రమేష్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముడమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంకాళమ్మ తల్లి దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సీతారామపురం ప్రజలకు ఆహంకాళమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు . రానున్న రోజుల్లో ఈ ఆలయ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ ఉత్సవాలను ముందుండి నడిపించిన ఆలయ కమిటీ నిర్వాహకులు మిరపల్లి కృష్ణను ఆయన అభినందించారు.

## జీఎస్టీ నిబంధనల ప్రకారం విక్రయాలుజరపాలి

**అనంతగిరి యాపారులకు కార్యదర్శి దేవా. సర్పంచ్ రూతు సూచనలు.**




**అనంతగిరి మండలం. అక్టోబర్ 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి గ్రామంలో కిరాణా వ్యాపారాలనిర్వహిస్తున్న వ్యాపారులు తూచా తప్పకుండా జీఎస్టీ నిబంధనలు పాటిస్తూ వ్యాపార లావాదేవీలు చేపట్టాలని శుక్రవారం నాడు అనంతగిరి పంచాయతీ కార్యదర్శి దేవా. సర్పంచ్ రూతు కలిసి కిరాణాదుకాణావ్యాపారుల వద్దకు వెళ్లి తగినసూచనలు సలహాలు అందించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారులు వ్యాపార లావాదేవీలు సక్రమమైన పద్ధతిలో కొనసాగరించకపోయినా వినియోగదారులనుండి ఫిర్యాదులుఅందిన సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యాపారులకు సూచించారు. కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది. స్థానిక తెలుగుదేశం పార్టీనాయకులు గురువులు రంజిత్. శంకర్రావు ధర్మేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారుజీఎస్టీ నిబంధనలప్రకారంవిక్రయాలుజరపాలి అనంతగిరి యాపారులకు కార్యదర్శి దేవా. సర్పంచ్ రూతు సూచనలు. అనంతగిరి మండలం. అక్టోబర్ 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. మండల కేంద్రమైన అనంతగిరి గ్రామంలో కిరాణా వ్యాపారాలనిర్వహిస్తున్న వ్యాపారులు తూచా తప్పకుండా జీఎస్టీ నిబంధనలు పాటిస్తూ వ్యాపార లావాదేవీలు చేపట్టాలని శుక్రవారం నాడు అనంతగిరి పంచాయతీ కార్యదర్శి దేవా. సర్పంచ్ రూతు కలిసి కిరాణాదుకాణావ్యాపారుల వద్దకు వెళ్లి తగినసూచనలు సలహాలు అందించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారులు వ్యాపార లావాదేవీలు సక్రమమైన పద్ధతిలో కొనసాగరించక పోయినా వినియోగదారుల నుండి ఫిర్యాదులుఅందిన సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యాపారులకు సూచించారు. కార్యక్రమానికి సచివాలయసిబ్బంది. స్థానిక తెలుగుద?

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితుల్ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి

**జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నరాయుడు**



**చిత్తూరు జిల్లా అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితుల్ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి లేకపోతే రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు అన్న , రాష్ట్ర ప్రధాన కార్యదర్శపెద్దపల్లి శేఖర్ అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకు పిలుపునిస్తాంనిందితుల్ని అరెస్ట్ చేయండి సార్ పోలీసుల కాళ్లు పట్టుకున్న సర్పంచ్ చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులు నిప్పు పెట్టిన వారిని పట్టుకుని శిక్షించాలని కోరుతూ సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో స్థానిక దళిత నాయకులు, రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.అక్కడికి వచ్చిన నగరి డీఎస్పీ కాళ్లు పట్టుకుని మరీ న్యాయం చేయాలంటూ వేడుకున్న సర్పంచ్.

## వివాహ వేడుకలల్లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు

**డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రాయచోటి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి రూరల్ చెన్నముక్క పల్లి గ్రామం, దూలవారిపల్లెలో ఉండే టిడిపి కార్యకర్త దుగ్గబోయిన రెడ్డయ్య కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కొండారెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రికి బయలుదేరిన భవానీలు

**– భవానీలకు ఇడుముడి ధారణ చేసిన పురోహితులు కూనపులి రామకృష్ణ శర్మ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** దేవి నవరాత్రులు సందర్భంగా భవానీ దీక్షలు చేపట్టి దీక్ష పూర్తి అయిన సందర్భంగా కంచి కామాక్షి ఆలయంలో పురోహితులు కూన పులి రామకృష్ణ శర్మ వేదమంత్రాలతో భవానీ లకు ఇడుముడి ధారణ చేశారు. తొమ్మిది రోజుల పాటు నిష్ఠగా అమ్మవారి దీక్ష లో పాల్గొన్న భవానీలు ఇడుముడి ధారణ చేసి ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. బెజవాడ దుర్గమ్మ దర్శనం అనంతరం భవానీలు ఇడుముడి విరమణ చేయనున్నారు.

## నేడు కంచి కామాక్షి ఆలయంలో భారీ ఎత్తున అన్నదానం ,నిమజ్జనోత్సవ కార్యక్రమం

**– భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**– కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ**






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ముగించుకుని పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఆలయ ప్రాంగణం వద్ద నేడు శనివారం నాడు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ తెలిపారు. అన్నదానం అనంతరం మేళ తాళాలు,డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరుగు తుందన్నారు. భక్తులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.


## తేనెటీగల పెంపకం పై శిక్షణ

**కెవికె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ మరియు నూనెగింజల మిషన్‌తో సమన్వయం చేసి తేనె ఉత్పత్తి పెంపు నూనెగింజల పంటల ఉత్పాదకత వృద్ధి ( ఎన్ బి హెచ్ ఎం) ఆధ్వర్యంలో ఏడు రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో గ్రామీణ యువకులు,తేనెటీగల పెంపకదారులు, తేనెటీగల పెంపకం పై ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని అన్నారు.శిక్షణలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం పద్ధతులు,నూనె గింజల మరియు ఉద్యాన పంటలతో తేనెటీగల పెంపకం సమన్వయం,తేనె ఉత్పత్తి పెంపు సాంకేతికలు,పరాగ సంపర్కం ద్వారా నూనె గింజల పంటలు మరియు ఉద్యాన పంటల ఉత్పదాకత పెంపు ప్రాయోగిక శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి అక్టోబర్ 24 ప్రారంభమవుతాయని అన్నారు. ఈ శిక్షణ లో పాల్గొనే వారికి ఉచిత వసతి,భోజన సౌకర్యం ఉంటుందని,శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేయబడుతుందని, ఎంపిక చేసిన రైతులకు ఆధునిక తేనె పెట్టలు ఉచితంగా ఇవ్వబడునని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు కృషి విజ్ఞాన కేంద్రం బనవాని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని వారు తెలియజేశారు.

## ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవ కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** శరన్నవరాత్రుల సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో వెలసియున్న దుర్గాదేవి దేవి ఆలయ ప్రాంగణం లో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి విగ్రహ నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. పురోహితులు పొందూరు శ్రీనివాసా ఆచార్యులు వేద మంత్రాలతో అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు ,డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా అమ్మవారి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి నాగప్ప పరామర్శించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 03):** మండలంలోని నాగలదిన్నె గ్రామంలో వైసీపీ నాయకుడు"నాగప్ప"గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది,డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,నియోజకవర్గ సీనియర్ నాయకులు"ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండమని చెప్పారు,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి, నందవరం మండల నాయకులు గడ్డం నారాయణ రెడ్డి,పీవీ రాజేష్ శెట్టి,కె.నాగప్ప,షేక్ అహమ్మద్, అతవుల్లా, గురుజాల జాను,చిన్న కొత్తిలి సొమ్మన,పి.ఈరన్న శెట్టి,కె.రాముడు,కాకి అదెన్న, మంగలి రామాంజి,వడ్డే వీరేష్,వడ్డే దస్తా గిరి,ఊసేని గౌడ్,తిప్పన్న గౌడ్,కోటెకల్ చాంద్, వెంకట రెడ్డి,జాన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాల ద్వారా జిల్లా పోలీస్ గట్టికట్టు పర్యవేక్షణ౨ నేరాల నియంత్రణకు సాంకేతిక శక్తి వినియోగం



**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీస్ వ్యవస్థ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ కెమెరాలతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు ప్రారంభించింది. సముద్రతీర పర్యాటక ప్రాంతాలు, శివారు, నిర్మానుష్య ప్రదేశాలలో శుక్రవారం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది.ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం రవాణా, గ్యాంబ్లింగ్, పేకాట, ఈవ్‌టీజింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ముందుగానే గుర్తించి నివారించడం, అలాగే పర్యాటకుల భద్రతను కూడా కలిగి ఉండడం అని ఎస్పీ వెల్లడించారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం వంటి ప్రదేశాల్లో డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గతంలో ప్రమాదాలను గుర్తించి సహాయం చేసిన ఘటనలు జరిగినట్లు ఎస్పీ పేర్కొన్నారు బాధ్యతాయుతమైన సమాచారంతో ప్రజలు షేర్ చేస్తే పోలీసు యంత్రాంగం నేరాల నిరోధక చర్యల్లో మరింత విజయవంతంగా ఉంటుందని తెలిపారు . చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం ఇవ్వడానికి టోల్-ఫ్రీ 112 నెంబర్ అందుబాటులో ఉందని,

## బాపట్లలో గాంధీ జయంతి, గోకులం షెడ్ భూమి పూజ,

**జయదశమి వేడుకల్లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూర్యలంక రోడ్ లో ఉన్న క్యాంపు కార్యాలయం వద్ద మరియు గడియార స్తంభం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గాంధీ అహింసా సిద్ధాంతం దేశానికి అపారమైన గౌరవాన్ని తెచ్చింది. ఆయన చూపిన నిజాయితీ, సత్యం, సేవా మార్గం ఎప్పటికీ నశించనివి అని తెలిపారు . గాంధీని స్మరించుకోవడం అంటే ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడం. యువత ఆయన బాటలో నడిస్తే దేశం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రియతో పాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో గోకులం షెడ్ భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొని శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహారావు, పట్టణ, మండల అధ్యక్షులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. జయదశమి సందర్భంగా బాపట్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని నియోజకవర్గంలో ఉన్న పిన్నిబోయినవారిపాలెం, కర్లపాలెం మండలం సమ్మెటవారి పాలెం, గణపవరం, నందాయపాలెం, నల్లమోతు వారిపాలెం గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**సీతారామపురం (అక్టోబర్ 3) ప్రజా జ్యోతి న్యూస్** జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలు గురువారం మండల ప్రజా పరిషత్ మరియు తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అహింస ద్వారా సువిశాల భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతీయ నాయకులలో మహాత్ముడు అగ్రగణ్యుడని ప్రశంసించారు. ఆయన చూపిన బాటలో ప్రజలందరూ నడవాలని, శాంతి సామరస్యాల తో జీవించి ప్రాంత అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సామనబోయిన రాజశేఖర్, టిడిపి మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుభాని , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, మండల టిడిపి యూత్ కన్వీనర్ పసుపులేటి వికాస్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు దేవర వెంకటేశ్వర్లు, షేక్ బాబు, తోట ఏడుకొండలు,విఆర్ఓలు వంశీ, మనోహర్, వీఆర్ఏలు శ్రీనివాసులు, చెన్నయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు,వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 3** కూటమి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు,వ్యవసాయ ట్రాక్టర్ల మీద జిఎస్టి తగ్గించినందున ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ దగ్గర నుంచి మైదుకూరు రోడ్డులోని జిన్నా రోడ్డు వరకు సుమారు 100 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి అనిత, జిఎస్టి అసిస్టెంట్ కమీషనర్ జ్ఞానేంద్ర, ఏవో నరహరి,నాయకులు తోట మహేశ్వర్ రెడ్డి,లక్ష్మీపేట గురివి రెడ్డి,వీ.యస్ ముక్తియార్ ,ఆసం రఘురామి రెడ్డి,చల్లా రాజగోపాల్ యాదవ్,సీతంపల్లె చంద్రా,అర్కట వేముల కృష్ణారెడ్డి,వై.యస్ జబిబుల్లా,రైతులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రొంపేరు కాల్వ సమస్యపై శాశ్వత పరిష్కారం తీసుకువస్తాం

**కలెక్టర్ వినోద్ కుమార్**



**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద తలెత్తిన సమస్యపై శాశ్వత పరిష్కారం చూపిస్తామని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ భరోసా ఇచ్చారు. చీరాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం మత్స్యకారులు, అధికారులు పాల్గొన్న సమావేశాన్ని నిర్వహించారు.కాల్వ వివాదంపై పారదర్శకంగా అధ్యయనం జరిపి నివేదిక ఇవ్వాలని కమిటీ సభ్యులను ఆయన ఆదేశించారు. 1972, 1980, 1990, 2000 సంవత్సరాల సాటిలైట్ చిత్రాలను సేకరించి కాల్వ పరిణామాలను నివేదికలో పొందుపరచాలని స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత పరిష్కార మార్గాలను నివేదికలో వివరించాలని సూచించారు. గ్రామ పెద్దలు ఆక్రమణల కారణంగా 40 బోట్లు దెబ్బతిన్నాయని, కొందరు గాయపడినట్లు తెలిపారు. ఒక్కో మత్స్యకార కుటుంబం రూ. లక్షకు పైగా నష్టపోయిందని వివరించారు. సముద్రంలో తుపానులు, వాయుగుండాలు సంభవించినప్పుడు ఈ ప్రాంతంలోనే రెండు వేల బోట్లు భద్రపరచుకోవాల్సి ఉంటుందని చెప్పారు.మత్స్యకారుల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, తక్షణ చర్యలు అవసరమైన చోట అధికారులు స్పందించాలని ఆదేశించారు. ప్రజల జీవనోపాధికి ఆటంకం కలగకుండా సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్, బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా, మత్స్యశాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, డీఎస్పీలు రామాంజనేయులు,మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 3:** కుక్కునూరు మండల కేంద్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ జేడి అభి భాష రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,రైతులకు ఉపయోగపడే ప్రతి వ్యవసాయ యంత్రం పరికరం పై తగ్గుదల సబ్సిడీ లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,తగ్గుదల సబ్సిడీ లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక యంత్రాలను వాడుకోవడం ద్వారా సమయం వ్యయం ఆదా అవుతుందని మంచి దిగుబడులు సాధించవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో 50 ట్రాక్టర్లతో రైతులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కన్నాపురం ఏడి బుల్లిబాబు,కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహారావు,ఏవో బాలాజీ,తెలుగుదేశం కుక్కునూరు అధ్యక్షులు ములిశెట్టి నాగు,జనసేన అధ్యక్షులు యుగంధర్,ములిశెట్టి నరేష్,పిచ్చుక రాజు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com